నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 25 నవంబర్ 2025 15 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

## గ్రామాల్లో గుప్పుమంటున్నా గుడుంబా....

- పల్లెల్లో,గూడాల్లో తయారీ. పట్టణాలకు సరఫరా
- ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారీగా ముడి సరుకు నిల్వలు
- కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు

**సూర్య రాయికల్**



పల్లెల్లో మళ్లీ గుడుంబా వాసన గుప్పుమంటుంది.. అధికారుల ఉదాసీన వైఖరి గుడుంబా తయారీదారులకు, ముడి సరుకు విక్రయించే వ్యాపారులకు కాసులు కురిపిస్తుంది. పల్లెల్లో తయారైన నాటు సార గుడుంబా ప్రస్తుతం పట్టణాలకు తరలుతుంది. అధికారులన్నిగా లేకపోవడం తనిఖీలు చేపట్టకపోవడంతో పల్లెల్లో మళ్లీ గుడుంబా నాటు సార తయారీ ఊపందుకుంది. జగిత్యాల జిల్లాలో అటవీ గ్రామాల మండలాలైన రాయికల్,మల్లాపూర్,ఇబ్రహీంపట్నం,సారంగాపూర్, మేడిపల్లి తదితర మండలాల్లో అడవుల్లో పంట పొలాల్లో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారీ కొనసాగుతుందని సమాచారం.గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిచర్యలు చేపట్టినా వాటిని అరికట్టడంలో ఎక్కడో ఓ దగ్గర విఫలమ



వుతూనే ఉన్నాయి.నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది. కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా సారా తయారు చేస్తూ గ్రామాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

**- యథేచ్ఛగా సారా అమ్మకాలు..భారీగా ముడి సరుకు**

రాయికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, తండాలలో యథేచ్ఛగా నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని,ఈ తతంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్ర జలు ఆరోపిస్తున్నారు. మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి (మిగతా 2లో)



## మహిళా ఉన్నతికి అధిక ప్రాధాన్యం

- రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్ర మలు శాసనసభ వ్యవహారాలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం పెద్ద పెల్లిలోనీ బంధంపల్లి గల స్వరూప గార్డెన్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే లు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఈ పథకాన్ని (మిగతా 2లో)

## మహిళా సంఘాలకు 304 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

(వివరాలు 2లో)

## భక్తులతో కిక్కిరిసిన భీమేశ్వరాలయం

- 33 వేలకు పైగా భక్తులకు స్వామి వారి దర్శనం

**సూర్య వేములవాడ** 2లో



## పేదలకు ప్రభుత్వ వైద్యం సకాలంలో అందించాలి

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**సూర్య, హుజురాబాద్**

పేదలకు ప్రభుత్వ వైద్యం సకాలంలో అందేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎన్ఎండిసి సంస్థ సహకారంతో సిఎస్ఆర్ నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా విద్య, వైద్యం ప్రభుత్వం నుండి అందాలని భావిస్తారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే పేదలకు మెరుగైన వైద్య పరీక్షలు, సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి సిఎస్ఆర్ నిధుల నుండి కోటి 20 లక్షల వ్యయంతో అధునాతనమైన పరికరాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో ఈసీజీ, అల్ట్రాసౌండ్, అనేస్తీసియా, మార్చురీ క్యాబినెట్, ఈఎన్టి హెడ్ లైట్, తదితర వైద్య పరికరాలను ప్రజల వైద్య సౌకర్యాల నిమిత్తం తన నిధుల నుండి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పలు (మిగతా 2లో)

# గ్రామాల్లో గుప్పుమంటున్నా గుడుంబా..

(మొదటి పేజీ తరువాయి)

కూలీలు తక్కువ ధరకు సారా లభిస్తుండడంతో వాటిని సేవించి అనారోగ్యం పాలవుతున్నట్లు సమాచారం.అలాగే గుడుంబా తయారీకి వాడే ముడి సరుకులు బెల్లం,పటిక వంటి ఇతరత్ర సరుకులు గ్రామ, పట్టణ,కేంద్రాల్లో పలువురు వ్యాపారులు,యదేచ్ఛగా తయారీదారులకు విక్రయిస్తున్న అధికారులు మాత్రం పట్టుకున్న దాఖలాలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు రాయికల్ పట్టణం తో పాటు కొన్ని గ్రామాల్లో సారా తయారీకి వాడే ముడి సరుకు భారీగా డంప్ చేసినట్లు సమాచారం

**- సారా తయారీ.. ఎక్కడనే సందేహం...?**

మండలంలోని వివిధ గ్రామాల్లో,తండాలలో విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం ప్రజలలో మొదలైంది.మండల పరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా లేక రూటు మార్చి గుడుంబా వ్యాపారులు మరెక్కడైనా తయారు చేసి గ్రామాల్లో అడ్డాలను ఏర్పాటు చేసుకొని సరఫరా చేస్తున్నారా అనే అనుమానం



ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.సారా తయారీ అంటే ఎక్సైజ్ అధికారులు గిరిజన తండాల పై మాత్రమే దాడులు నిర్వహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి.మద్యానికి బానిసైన వారు బెల్టుషాపు లలో కొనుగోలు చేయడం కోకొల్లలు చూశాం. అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేసినట్లు సమాచారం. దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో నాటుసారాకి అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

**- నాటు సారాను**

**నియంత్రించడంలో అధికారులు విఫలం.**

అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలు సారా తమ కుటుంబంలోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమ సారా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు. ఎన్నికల ముందు తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టి,చిన్న చిన్న తయారీదారులను పట్టుకొని శిక్షిస్తున్న అధికారులు, పెద్ద వ్యాపారులను పట్టుకోవడంలో విఫలమవుతున్నారని,దీంతో గ్రామాల్లో,పట్టణాల్లో నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి సరుకు, గుడుంబా విచ్చలవిడిగా దొరుకుతుందని సమాచారం.

**- గ్రామాలలో సారా అమ్మకాలను అరికట్టాలి.**

గ్రామాల్లో సారా అమ్మకాల పై ఉక్కుపాదం మోపాలి. సారాకు బానిసై చాలా కుటుంబాలు బజారున పడుతున్నాయి.అనారోగ్యాల పాలై హాస్పిటల్స్ లో చూయించుకోలేక మరణిస్తున్నారు .అధికారులు సారా తయారీ పైన ప్రత్యేక దృష్టి సారించి సారా అమ్మకాలను బంద్ చేయాలని మహిళ సంఘాలు కోరుతున్నారు.

# భక్తులతో కిక్కిరిసిన భీమేశ్వరాలయం

**- 33 వేలకు పైగా భక్తులకు స్వామి వారి దర్శనం**

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. సుమారు 33,539 పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆర్జిత సేవల్లో భక్తులు,కోడె మొక్కులు 5,547, కళ్యాణాలు 94, సత్యనారాయణ స్వామి వ్రతాలు 3, అభిషేకాలు 29, అన్నపూజ 19, వాహన పూజలు 6, సేవలు 24, కుంకుమ పూజలు 9 నిర్వహించుకున్నట్లు ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.


# పేదలకు ప్రభుత్వ వైద్యం సకాలంలో అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

వార్డులను తిరిగి రోగులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో ఆయన మాట్లాడుతూ పేదలకు ఈ సేవలు అందించడానికి తాను పరికరాలు అందించాలని, మీరు వాటిని ఉపయోగించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం తనకు ఎప్పుడు తెలియజేసిన స్పందించి తగిన రీతిలో నిధులు అందేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ డిప్యూటి డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రావు, డాక్టర్ రమేష్, డాక్టర్ నిశ్చల, డాక్టర్ నందిత రెడ్డి, డాక్టర్ సురేష్, పలువురు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడు మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన రామిడి మల్లారెడ్డి (74), తండ్రి లక్ష్మారెడ్డి ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు గేదెలను మేపడానికి తీసుకెళ్లారు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. సోమవారం ఉదయం సుమారు 7 గంటలకు మల్లారెడ్డి మల్లరికుంట చెరువులో ప్రమాదవశాత్తు పడిపోయి చనిపోయినట్లు గుర్తించారు. గేదెలను మేపుతూ చెరువు అంచున నడుస్తుండగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడి భార్య రామిడి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా ఉన్నతికి అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయంలో ఆడపడుచులకు సారె ఇవ్వడం ఆనవాయితీ అని, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోని అర్హులైన కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆర్థిక సాధికారతను పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు నాణ్యమైన చేనేత చీరలను రెండు దశల్లో పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి దశలో గ్రామీణ ప్రాంత మహిళలకు డిసెంబర్ 9 నాటికి, ఇక రెండవ దశలో పట్టణాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 1 నుంచి 8వ తేదీ లోపు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ఈ పంపిణీ జరుగుతోందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్‌లో నమోదు చేయాలని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు. మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు 304 కోట్ల వడ్డి లేని రుణాల పంపిణీ

**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నవంబర్ 25 న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరే విధంగా సమన్వయంతో పనిచేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా మరో విడత వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 25న చేపట్టాలని, శాసనసభ్యులకు కలెక్టర్లు వెంటనే సమాచారం అందించాలని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డే లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన 304 కోట్ల నిధులు ఈరోజు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు 304 కోట్ల పైగా నిధులు వడ్డీ లేని రుణాల కింద విడుదల చేయడం జరుగుతుందని, వీటిని జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలని అన్నారు.ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9,10వ తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందని, దీనికి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించి పంపిణీ చేయకుండా పెండింగ్ ఉన్న 57 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై అర్బన్ నుంచి నిధులు 3వ విడత రాబట్టుకోవాల్సి ఉందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- ఇందిరమ్మ చీరల పంపిణీ,కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ఎండపల్లి**



మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి, చేస్తుందని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు,మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారంపల్లి గ్రామంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌తో కలిసి హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని చెప్పారు.జగిత్యాల జిల్లాకు తొలి విడతలో 1,89,715 చీరలు వచ్చినట్లు వివరించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ క్యాంటీన్లు, మహిళాసంఘాల కోసం రుణమాఫీ తదితర పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఆర్డిఓ మసూదన్ గౌడ్ , తాసిల్దార్ ఏ అనిల్ కుమార్ ఏఎంసి చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గూడ రామ్ రెడ్డి,మద్దుల గోపాల్ రెడ్డి, గెల్లు సీను, గాజుల విజయ్, కోటేశ్వర స్వామి గుడి చైర్మన్ పూదరి రమేష్, బాలసాని మల్లేశం గౌడ్, , పోలోజు శ్రీనివాస్, రంగు తిరుపతి, గాజుల లక్ష్మణ్, సోమిశెట్టి రమేష్, కందికట్ల రాజేష్, శ్రావణ్ రెడ్డి, మహమ్మద్ అభి, మెరుగు మురళి గౌడ్, పార్టీ స్ సి ల్ అధ్యక్షుడు రవి,గుండ సది, చిలుక శ్రీకాంత్, గడ్డం నరసన్న, మంతెన లక్ష్మణ్,ప్రభుత్వ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25 నవంబర్ 2025


# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - ప్రజావాణిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - కార్మిక శాఖ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖకు 42, హౌసింగ్ 22, సీపీఓ, ఉపాధి కల్పన శాఖ అధికారికి 8 చొప్పున, డీఆర్డీఓ, ఎస్డీసీకి 7 చొప్పున, ఆర్డీఓ వేములవాడ, డీపీఓ, డీఈఓకు



ఐదు చొప్పున, డీఏఓకు నాలుగు, నీటి పారుదల శాఖ, ఎక్సైజ్ శాఖ, సెస్‌కు మూడు చొప్పున, ఏవో కలెక్టరేట్, బీసీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల కు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మత్స్య శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, ఎంపీడీఓ వేములవాడ, ఎల్లారెడ్డిపేట, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు ఒకటి చొప్పున వచ్చాయి.

**- భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ**


భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్‌తో కలిసి ఆవిష్కరించారు.కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం చేయడానికకే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఎస్పీ 32 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా



త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, సమస్యలను పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగించాలని కోరారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**




కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. మండల కేంద్రంలోని దోసెలగూడెం కాలనీలో మహిళలకు తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, జీరో కరెంటు బిల్లు, రుణమాఫీ చేశామని, ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిపిఐ జిల్లా కార్యవర్గ,ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ హాజరై మాట్లాడుతూ స్థానిక సర్పంచ్,వార్డు మెంబర్లుగా ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు పోటీలో పాల్గొనాలని అన్నారు. డిసెంబర్ 23న వేములవాడ నుండి సిరిసిల్ల లక్ష్మీపురం వరకు 100 బైకులతో జయంతి ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు,కెవి అనసూర్య,తీపి రెడ్డి తిరుపతి రెడ్డి,మంద అనిల్,సామనపల్లి మల్లేశం,వడ్డేపల్లి లక్ష్మణ్,కూర రాకేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో లబ్దిదారుల్లో ఆనందం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- గృహ ప్రవేశదారులకు నూతన వస్త్రాల అందజేత**

**సూర్య, వేములవాడ**



ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో సగ్గు లావణ్య శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రాజన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శివరాత్రి ప్రవీణ్ (25) ఈ నెల 23వ తేదీన పదిర గ్రామంలో బంధువుల వివాహానికి వెళ్ళాడు. మరుసటి రోజు 24వ తేదీన ఉదయం తిరుగు ప్రయాణంలో రాజన్నపేట గ్రామంలో పట్టి చేను వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న కట్టెలపై పడి మరణించాడు. ఈ మేరకు మృతుని తల్లి శివరాత్రి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కె.రాహుల్ రెడ్డి తెలిపారు.

## విజయ డైరీ పార్లరు కేంద్ర ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ అది

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక శివాజి విగ్రహ సమీపంలో విజయ తెలంగాణ పాల డైరీ పార్లర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై పార్లర్ సెంటర్‌ను సోమవారం ప్రారంచారు.ఈ సందర్భంగా విజయ పాల డైరీ యజమాని లింగాల జ్యోతి, లింగయ్య ప్రభుత్వ విఫ్‌ను ఆహ్వానించి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ డిప్యుటీ డైరెక్టర్ నాగేశ్వరావు, విజయ డైరీ మేనేజర్ శ్రీజ,సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు మేడిశెట్టి రాజు గురుస్వామి,, దేవుడు మల్లేశం, మార్త మల్లేశం, రాజురి రవీందర్, మీసేవ శ్రీనివాస్,నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం,పోతారాజు రవి,మార్త సత్తయ్య,సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాఖేష్,లింగాల మల్లయ్య, మోతే రాములు, దారం చంద్రం, చిలక భూమేష్, నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత సంగీతం శ్రీనివాస్‌కు సత్కారం

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు సంగీతం శ్రీనివాస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని వారి నివాసంలో సంగీతం శ్రీనివాస్‌కు సోమవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేసిన తనకు గుర్తింపు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారము ఉన్నా లేకున్నా పార్టీలో పనిచేసిన నాయకులకు తగిన గుర్తింపు కల్పించే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు ప్రసాద్,అంబాటి చందు,ఎర్రం రాజు,మాజీ సర్పంచ్ ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతుడికి బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి నివాళి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రముఖ కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ తండ్రి మారం శ్రీనివాస్ ఆదివారం మరణించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం మారం శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట విజయ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ సన్మానించిన మాజీ సర్పంచ్

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామంలో ఎర్ర గిరిధర్ ల్యాబ్ టెక్నీషియన్ గ్రెడ్ – II పోస్ట్ సాధించరు. ఈ సందర్భంగా సోమవారం తడగొండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పదోన్నతులు పొందాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బుర్ర రాజు, చేపూరి మహిపాలు,పొన్నం తిరుపతి, బొడ్డు రమేష్,ఎర్ర రవి,ఎర్ర వెంకటరమణ, కొండ శంకరయ్య,ఎస్కే షాదుల్లా, గౌషాద్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 25 నవంబర్ 2025




## సి.ఎస్.ఐ చర్చి సేవలు మరువలేనివి

### - క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా కృషి

**సూర్య జగిత్యాల**

సి ఎస్ ఐ చర్చిలో అందించిన వైద్య సేవలు మరువలేనివి అని క్రిస్టియన్లు బీసీఈ సర్టిఫికేట్ పొందే విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే జనా దృష్టికి తీసుకురావాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార



మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారితో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చర్చిలో అందించిన వైద్య సేవలు మరువలేనివి అన్నారు.చర్చి నుండి కమ్యూనిటీ హాల్ వరకు CC రోడ్డు మంజూరుకు కృషి చేస్తానన్నారు.క్రిస్టియన్ సర్టిఫికెట్ BCE విషయంలో సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలి.మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలనీ,భారత దేశ సమైక్యతకు అన్ని మతాల వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందనీ తెలిపారు.కుల మతాలతో రాజకీయాలు చేసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలనీ,అన్ని ధర్మా లో చెప్పే నీతి మానవ సేవే మాధవ సేవ అనేది గుర్తెరిగి పని చేయాలి అని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూతురు రాజేష్, అధ్యక్షులు జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా. ఆర్.జీవ రత్నం, ప్రధాన కార్యదర్శి పాస్టర్ సిల్వన్,ముఖ్య సలహాదారులు బ్రదర్ సతీష్, సలహాదారులు దయానంద్, బిన్నీ, ప్రభు చరణ్, విఘ్నేష్, జాకరయ్య, సునంద, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### - పారదర్శకంగా కొనుగోలు చర్యలు చేపట్టాలి

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య ఎండపల్లి**

మండలం కేంద్రం అలాగే గుల్లకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరైతులకు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని,తూకం విధానాన్ని, 17% తేమ శాతం నిర్వహణను అలాగే కేంద్రాల వద్ద వసతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబందనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ,ధాన్యం



కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, తాసిల్దార్ అనిల్, ఆర్ ఐ కరుణాకర్ సంబంధిత అధికారులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## 4 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ బుక్క వాడకు చెందిన వావిలాల లక్ష్మీ కడుపులో ట్యూమర్ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా విషయాన్ని స్తానిక నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్య మంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 4 లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సిని ఎమ్మెల్యే లక్ష్మీ కుటుంబ సభ్యులకు జగిత్యాలలో అందచేశారు.

## ప్రజావాణికి 57 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 57 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు బి.ఎస్ లత,బి.రాజగౌడ్, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి బాలికల వసతి గృహ విద్యార్థినులకు వనభోజనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మెట్పల్లి పట్టణంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం విద్యార్థినులకు ఆదివారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ఆదేశాల మేరకు వసతి గృహ సంక్షేమ అధికారిణి శ్రీలత వన భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ శివారు పార్క్‌కు తీసుకువెళ్లి విద్యార్థినులతో మ్యూజి క్ చైర్ వంటి ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సామూహిక వనభో జనాలు చేశారు.

## 108 అంబులెన్సులోని పరికాల పనితీరును పరిశీలించిన జిల్లా మేనేజర్

**సూర్య,రాయికల్**



మండల కేంద్రంలోని 108, 102 అంబులెన్స్‌ను 108 జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి,అంబులెన్స్‌లో ఉన్న వెంటిలేటర్, మల్టీఛానల్ మానిటర్‌తో పాటు ఇతర వైద్య పరికరాల పనితీరు, ఆక్సిజన్, అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులను,పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అత్య వసర పరిస్థితుల్లో అన్ని వేళల అందు బాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచిం చారు.అదేవిధంగా 102 వాహనాన్ని కూడా తనిఖీ చేశారు వారి వెంట 108,102 సిబ్బంది నూకపల్లి మల్లారెడ్డి, సంధ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

## మిల్లర్లు ధాన్యం త్వరితగతిన దిగుమతి చేసుకోవాలి

### - అదనపు కలెక్టర్ బి ఎస్ లత...

**సూర్య, గొల్లపల్లి**



రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని, మిల్లర్లు త్వరితగతిన దిగుమతి చేసుకోవాలనీ అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలోని గట్యేసర్ ఇండస్ట్రీస్, ఎండపెల్లి మండలంలోని దుర్గా మాత రైస్ మిల్లులను ఆదనపు కలెక్టర్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం లారీలను ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకునేలా, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని మిల్లర్లకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి ఎస్ లత సూచించారు. ఈ తనిఖీలో డిసిఎస్వో జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడారు. సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## జాతీయ హిందీ నటుడు ధర్మేంద్ర మృతి తీరని లోటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రముఖ జాతీయ హింది చలన చిత్ర నటుడు, పద్మభూషణ్ ధర్మేంద్ర మృతి జాతీయ కళా రంగానికి తీరని లోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నాడు. షోలే చిత్రంతో ప్రపంచ చిత్ర రంగానికి పరిచయమై షోల్ చిత్రాన్ని ప్రపంచ పుటల్లో ఇప్పటికి చెరగని ముద్రగా స్థిరంగా ఉంది. ఈరోజు అతని మృతి పట్ల సంస్థ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, మద్దెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాదరిస్తున్న కన్న కొడుకు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావ్ పేట గ్రామానికి చెందిన ఇండ్ల లచ్చయ్య అనే వృద్ధుడు కన్న కొడుకు రాజేందర్ కన్న తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్నా వైద్యం చేయించడం లేదని, కన్న తల్లి దండ్రులను పోషించడం లేదని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను అశ్రయించాడు. ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆ తండ్రి విలేఖరులకు తన గోడు విన్పిస్తూ రోధించాడు. తన స్వార్జిత వ్యవసాయ భూమి ఒక ఎకరం 25 గుంటలు బలవంతంగా కొడుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, తాము నివాసం ఉంటున్న ఇంటిని తన కోడలు రమ అక్రమంగా తన పేరిట గ్రామ పంచాయతీలో చేసుకొని ఇంటి నుంచి వెళ్లి పోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని,, తన భార్య క్యాన్సర్ చికిత్స కోసం తన పేరిట మిగిలిన 12 గుంటల భూమిని సైతం అమ్మనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేయగా ఆ వృద్ధుని కొడుకు, కోడలు పై వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారి పి.సీ. హన్మంత్ రెడ్డి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోని ప్రతి మహిళ మా ఆడబిడ్డ

**-రూ.2 కోట్లతో రాజీవ్ గాంధీ మహిళా భవన్ కు శంకుస్థాపన**
**-797 సంఘాలు 8,220 మంది మహిళలకు ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ**
**-రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి మహిళను ఒక ఆడబిడ్డగా భావించి, తోబుట్టువుగా చీరను సారె రూపంలో అందించడం జరుగుతుందని, మహిళల సాధికారత, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చెప్పారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి పాలకుర్తి మండల కేంద్రంలోని బసంత్ నగర్ వద్ద గల జీడీ నగర్ లోని ఓ గార్డెన్స్ లో మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్ ఠాగూర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పుకొచ్చారు. భారత దేశ ఉక్కు మహిళగా పేరు గడించిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ని గుర్తు చేసుకుంటూ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా





మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని, గత ప్రభుత్వం నాసి రకపు చీరలను మహిళలకు అందజేసి వారిని మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ లో మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని, ఆడబిడ్డలకు చీర సారే ఇచ్చి గౌరవంచుకోవడం తెలంగాణ సాంప్రదాయమని అన్నారు. మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మా ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకం, విశ్వాసంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. మహిళామణుల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, బస్సులు అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందని రాజ్ తకుర్ తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీన్లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వ్యాపారంలో మెలకువలు నేర్పించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ వారికి చేదోడు వాదోడుగా నిలబడ్డామని గుర్తు చేశారు. ఆడబిడ్డల చేతిలో డబ్బులు ఉంటే పొదుపు దిశగా ఆలోచిస్తారని, ఇతరులకు అప్పు ఇచ్చే విధంగా ఎదుగుతారని అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మహిళా సమాఖ్యాల ద్వారా ప్రతి మహిళకు చేరుతాయని, మహిళలు ఎవ్వరూ కూడా చీరల విషయంలో ఆందోళన చెందవద్దని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ మహిళ భవన్ కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పాలకుర్తి మండలంలోని 699 స్వశక్తి మహిళ సంఘాలకు వడ్డీ రాయితీకి సంబంధించిన రూ.80.40 లక్షల విలువగల చెక్కును ఆ మహిళలకు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మనాలి ఠాకూర్ తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో వృధాగా రిజెక్ట్ కోల్

**-టెండర్ పిలవకపోవడంతో పేరుకుపోయిన ఆ బొగ్గు నిలువలు**

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో వృధాగా దాదాపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల రిజెక్ట్ కోల్ నిలువలు ఉన్నట్లు సమాచా రం. బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి ముందు క్రషర్లు, సీవర్లు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ద్వారా శుభ్రపరుస్తారు. ఇందులో చాలా పెద్ద సైజు ముక్కలు, అత్యల్ప కాలొరిఫిక్ విలువ ఉన్నవి, రాళ్లు, శిలలు, మట్టి కలిసినవి బలహీన నాణ్యత బొగ్గు ను రిజెక్ట్ కోల్ గా పరిగణిస్తారు. అయితే వాస్తవంగా రిజెక్ట్ కోల్ లో బూడిద ఎక్కువగా కలిసి ఉండటం ద్వారా పర్యావరణ నియమాల ప్రకారం నిలువ చేసి, అవసరమైన వారికి అమ్మకాలు జరుపుతారు. కానీ గత కొన్ని యేండ్లుగా రిజెక్ట్ కోల్ కు సంబంధించిన టెండర్ పిలవకపోవడంతో దాదాపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల మేరకు రిజెక్ట్ కోల్ పేరుకుపోయినట్లు సమాచారం. వాస్తవంగా టెండర్ పిలవడం ద్వారా ఎన్టీపీసీ సంస్థకు లక్షల రూపాయల్లో లాభం చేకూరే అవకాశం ఉన్న ఎందుకు టెండర్ పిలవడం లేదనే ప్రశ్నలు వెలబడుతున్నాయి. అంతేకాకుండా కొన్ని సందర్భాల్లో రిజెక్ట్ కోల్ ఉన్న ప్రాంతంలో మంటలు చెలరేగి ఆ బొగ్గు బూడిద పాలు కావడం కూడా జరుగుతుంది. పర్యావరణానికి సంబంధించిన అంశం కూడా రిజెక్ట్ కోల్ తో ముడిపడి ఉండడంతో ఇప్పటికైనా ఎన్టీపీసీ ఉన్నతాధికారులు రిజెక్ట్ కోల్ కు సంబంధించి టెండర్ ప్రక్రియ మొదలు పెట్టాల్సిన అవసరం పలువురు పర్యావరణవేత్తలు భావిస్తున్నారు.

## అద్దె డబ్బులు చెల్లించలేదని గిరిజన కళాశాల భవనానికి తాళం వేసిన యజమాని

**సూర్య మంథని**




మంథనిలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల భవనానికి 8 మాసాలుగా అద్దె డబ్బులు ఇవ్వటం లేదని యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేశారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి రెవెన్యూ సిబ్బందితో, కళాశాల సిబ్బంది మరియు యజమానితో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో విద్యావ్యవస్థ రాను రాను నిర్వీర్యం అవుతుందని అన్నారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని ఇంకా ఎన్ని సంవత్సరాలు గిరిజన విద్యార్థులు అద్దె భవనాలలో ఉండాలని ప్రశ్నించారు. ఎనిమిది మాసాలుగా అద్దె డబ్బులు యజమానికి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. విద్యార్థులు సంవత్సర పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కళాశాల భవనానికి తాళాలు వేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. విద్యార్థినులు రోడ్డుమీదికి వస్తే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. అద్దె డబ్బులు చెల్లింపు విషయంలో ఆర్ సి ఓ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని అనుకున్న పర్సంటేజ్ ప్రకారం మామూలు ఇవ్వకుంటే అద్దె డబ్బులు చెల్లించడం లేదని, ఆర్ సి ఓ పనితీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు స్పందించి ప్రభుత్వం నుండి రావలసిన అద్దె డబ్బులు విడుదల చేయాలని, గిరిజన బాలికల కళాశాల భవనంతో పాటు ఇతర హాస్టళ్లకు పక్క భవనాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సిపిఎం నాయకులు మంథని లింగయ్య, బాబు రవి ఉన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య ఎలిగేడు**



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మండలం లోని ధూళికట్ట గ్రామలలోబాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహిం చడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె సుచరిత బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు.ఆడపిల్ల వయస్సు 18 ఏళ్ళు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్ల ల ఛేత ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా మహిళా సాధికారత కళాకారులు ఢిల్లీ అండ్ కాసిపేట అశోక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ, అంగన్వాడీ టీచర్లు, ప్రభావతి, వెంకటమ్మ,రజిత, భారతి ఆశాలు, వివో ఎల్ జి పి కార్యదర్శి పున్నమయ్య, జి పి వో సరిత అండ్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన నూతన డీసీపీ

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సోమవారం పెద్దపల్లి జోన్ నూతన డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ఉన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ప్రారంభం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు దేవాలయం ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గోమాత పూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హొమం ఘనంగా నిర్వహించారు. మంగళ, బుధ వారం రోజులపాటు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు పెద్దఎత్తున కొనసాగుతాయని సాయిరీ మహేందర్ పద్మ దంపతులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవా ధ్యక్షులు, గురుస్వామి మిట్టపల్లి మురలీధర్, యంత్ర ప్రతిష్టాపకులు, ఆధర్వణ వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ, ఆలయ పురోహితులు గూడ రమేష్ శర్మ, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మారవేణి లచ్చయ్య, ఆలయ చీఫ్ అడ్వైజర్ కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), ముస్త్యాల రవీందర్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతి, యెల్ల రాజు, సామల రాజేంద్ర ప్రసాద్, యెల్ల శివ లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలకు కుటుంబ సభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇళ్ళు వారి జీవితంలో ఎంత ముఖ్యమే అర్థం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి ప్రణవ్ హాజరయ్యారు. భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పూలమాలలతో, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రణవ్ రాకతో గండ్రపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మొదటి విడతలో 3500 ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే, మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు



రాగా, మరల పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం మా చిత్తశుద్ధి అన్ని అన్నారు. ఇంటి గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారులు ప్రణవ్ ను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. బ్రతకడానికి ఇక్కడికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, జీవితంలో సొంతింటి కల నెరవేరుతుందో లేదో అనుకున్నామని కానీ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వలన సంతోషంగా సొంతింటి కళను నిజం చేసుకున్నామని అన్నారు.

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి**

ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉండే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి అండగా ఉండాలని, రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటి ప్రజా ఆమోదిత పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాల్లు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, యువజన విభాగం, మైనారిటీ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం కబ్జా చేసిన అసైన్డ్ భూములను ప్రభుత్వం తక్షణం స్వాధీనం చేసుకోవాలి

**- ఏఐఎఫ్‌బీ నాయకులు**

**సూర్య, కరీంనగర్**




తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామంలోని 574, 576 సర్వే నంబర్లలో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం కబ్జా చేసిన అసైన్డ్ భూములను ప్రభుత్వం తక్షణం స్వాధీనం చేసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేసిన ఏఐఎఫ్‌బీ నాయకులు అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు 173 పేజీల ఆధారాలతో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ 2007లోనే తహసిల్దార్ ప్రభుత్వం పక్షాన నిర్ణయం ఇచ్చినా, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, హైకోర్టు అన్ని జ్యోతిష్మతి యాజమాన్యానికి వ్యతిరేకంగా తీర్పులిచ్చినా, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని అన్నారు. సుమారు 70 కోట్లు విలువైన 19 ఎకరాల భూమి అక్రమ కబ్జాకు గురైందని ఆరోపించారు.తక్షణం భూమిని స్వాధీనం చేసుకోకపోతే దళితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి మాట్లాడుతూ, స్టే ఉందని చెప్పడం అసత్యమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ప్రకారం 6 నెలలకు మించిన స్టే ఉండదని గుర్తుచేశారు. అసైన్డ్ భూమి ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు బొంకూరి సురేందర్, జీ. ప్రశాంత్, బద్రినేత, రావుల ఆదిత్య, రాజిరెడ్డి, అరుణ్ రాజు, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నంపల్లిలో టిబి ముక్తి భారత్ అభియన్ కార్యక్రమం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో టిబి ముక్తి భారత్ అభియన్ కార్యక్రమములో భాగంగా సోమవారం ఛాతి ఎక్స్రే, తేమడ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హెచ్.ఈ ఓ లక్ష్మణ్ తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు కనబడితే టీబీ వ్యాధిగా గుర్తించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ మందులు ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. 101 మందికి ఎక్స్రే వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి, శైలజ, స్టాఫ్ నర్స్ సౌమ్య, గ్రామ కార్యదర్శి శ్రావణ్, ఆశాలు రజిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకుడు

**సూర్య, చొప్పదండి**



టీపీసీసీ మాజీ కో ఆర్డినేటర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కొలిమికుంట గ్రామ బిజెపి అధ్య క్షులు కైరీ రామకృష్ణ గౌడ్ సోమవారం కాంగ్రెస్ లో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంరామకృష్ణ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ ఖండువ కప్పి పార్టీలోకి హ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, తాళ్ళపల్లి తిరుపతి గౌడ్, ఏగోళ్ళపు రాజు గౌడ్, చొక్కాల లక్ష్మణ్, పోగుల రమేష్,పొత్తూరి తిరుపతి,వద్దూరి రాములు, బందారం రమేష్, వద్దూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందచేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణం బీసీ కాలనీకి చెందిన నూర విజయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంగతి తెలిసిందే.వారిది పేద కుటుంబం కావడంతో ఆర్‌జివన్ హ్యూమన్ రైట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొట్టె చెంద్రయ్య వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందచేశారు.ఈ సందర్భంగా విజయ్ మృతి పట్ల సానుభూతిని తెలియచేసారు.కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చొప్పదండి పట్టణం సోషల్ మీడియా ఇన్చార్జ్ కళ్యాణపు శ్రీనివాస్,చాంద్ పాషా పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో జెండా ఎగరవేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, గన్నేరువారం**



గన్నేరువరం మండలంలోని హన్మాజీ పల్లి గ్రామంలో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం నీ కి జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరు అవడం జరిగింది.ఈ సమావేశం లో అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతామణి పేర్కొన్నారు.గన్నేరువరం మండలంలో అన్ని గ్రామాల్లో వార్డ్ మెంబెర్ కు ఆయన దిష నిర్దేశం చేసారు. పార్టీ అభ్యర్థులు ను కష్టపడి గెలిపించాలి అని మండలంలో సిపిఐ పార్టీ సత్తా చటలని కార్యకర్తలు కు పిలుపు నిచ్చారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసేది ఒక్క సిపిఐ పార్టీ ఏ అని ఎర్ర జెండా ప్రజలకు అండ అని నినాదంతో ప్రతి గడప కు చెర వేసి ప్రజలను చైతన్య వంతం చేయాలనీ సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేత నికి కృషి చేసి మండలంలో మెజారిటీ సర్పంచ్ వార్డు మెంబర్స్ స్థానాలు కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల సభ్యులు కాంతలా అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శులు కూన మల్లయ్య పిప్పల కనుకయ్య గన్నేరువారం కార్యదర్శి బోయిని మల్లయ్య గుండ్లపల్లి గ్రామ కార్యదర్శి బోయిని తిరుపతి జంగపల్లి కార్యదర్శి కోతి సంపత్ కొండాపూర్ కార్యదర్శి కూన కిష్టయ్య దాసరి చెంద్రయ్య ఎండీ నయీమ్ బొమ్మకంటి అంజయ్య చారి రాజమల్లు సంపత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం ఏర్పాటు కోసం కు రూ 25 వేల విరాళం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వైకుంఠ రథం కొనుగోలు ఏర్పాటు కోసం రావి రాజలింగం రూ 25 వేల రూపాయలు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. వైకుంఠ రథం ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం అందించిన రాజలింగం ఆయన కుమారుడు రావి రవికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వైకుంఠ రథం చైర్మన్ మూల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, పెద్దిరెడ్డి వీరారెడ్డి, సోన్నాయి టెంకమ్ శివరామకృష్ణ, ఎనగంటి రవి, తాండ్ర సురేష్, యంసాని వంశీకృష్ణ,రానవేన క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- సిపిఐ జిల్లాకార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌కి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిపంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు పండించిన వరి పంట దిగుబడి రాక అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని చేతికి వచ్చిన పంటను విక్రయిస్తారని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైస్ మిల్లర్లు వరి కొనమంటే ప్రభుత్వం కేటాయించిన కోటా అయిపోయిందని సాకులు చెబుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులుగా మిల్లర్లు అనేక చోట్ల కొనుగోలు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వినతి పత్రం సమర్పణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, కే.సురేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ రాస్తారోకో

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు సోమవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నాయకులు ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా విమర్శిస్తూ నినాదాలు చేశారు. అరగంట పాటు జరిగిన ధర్నా కారణంగా రహదారి మీద వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేశారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**సూర్య, మల్లాపూర్**

వస్త్ర పరిశ్రమ నేత కార్మికులు తయారుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాధ సుధాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తదామరాజ్ పల్లి లోని మహిళలకు సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ



చేసారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మహిళలకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ షైని, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

### చొప్పదండి నియోజకవర్గాన్ని

# ఎడ్యుకేషనల్ హబ్‌గా చేసి చూపిస్తా

**- ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం**



**సూర్య, చొప్పదండి**

చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండలం రుక్మాపూర్‌లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసారు. వెదురుగట్ట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్‌లో చేరిన టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్

**సూర్య, కరీంనగర్**



సుదీర్ఘకాలంగా టిపిటిఎఫ్‌లో క్రియాశీలకంగా పనిచేసిన టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మాదుగుల రాములు రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి ఆధ్వర్యంలో టీఎస్‌యుటిఎఫ్‌లో చేరారు. రాములు మాట్లాడుతూ ఈ మధ్యనే టిపిటిఎఫ్ ప్రాథమిక సభ్యత్వానికి రాష్ట్ర కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసినట్లు రాములు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పోరాడుతున్న సంఘం అని, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీం ద్వారా అకాల మరణం చెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆరు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఆపదలో అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తుందని అందువల్ల యూటీఎఫ్ లో చేరినట్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి కెఎఫ్ జావేదులు యుటిఎఫ్ ప్రాథమిక సభ్యత్వాన్ని రాములుకు అందించారు.

## విద్యా, వైద్యానికి మరిన్ని నిధులు

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు చేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ పరిధిలోని కేసీ క్యాంపులో గల మహాత్మా జ్యోతి భాపూలే పాఠశాలలో 35 లక్షల రూపాయలతో రెండు అదనపు తరగతుల నిర్మాణానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ విషయంలో సమస్యలు తన దృష్టికి రాగానే ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలు విడుదల చేశామని, విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచమని, ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. స్కిల్ నైపుణ్యం కోసం ఐటిఐ(ఏటిసి) మంజూరు చేపించామని, వైద్య పరంగా హుజురాబాద్, జమ్మికుంట హాస్పిటల్స్‌కు చెరో 15 లక్షల చొప్పున 30 లక్షల నిధులు మంజూరు చేపించామని అన్నారు. ఇంకా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాకెట్‌బాల్‌లో సత్తా చాటిన కోర జాన్సన్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఈ నెల 22 వ తేధిన SVJC డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రాకెట్‌బాల్ పోటీల్లో నగరంలోని కోరా జాన్సన్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి రాకెట్‌బాల్ పోటీలకు ఎంపీకయ్యారు. దీనికిగాను పాటశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులని పుష్ప గుచ్చాం, మెమెంటోలతో సత్కరించారు. చదువుతో పాటూ ఆటల్లో రాణించడం మా సంస్థ ప్రత్యేకత అని పోటీలకు తగిన ప్రోత్సాహం అంధించిన తల్లితండ్రులకి పాటశాల యజమాన్యం అభినందనలు తెలియజేసారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి చల్లూరు రోడ్డు, బస్సు సమస్యలు

**సూర్య, వీణవంక**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని సోమవారం జమ్మికుంటలో చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మంత్రితో చల్లూరు నుండి మల్లారెడ్డిపల్లి వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు దారుణంగా ఉందని, గ్రామంలో సిసి రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని విన్నవించారు. అంతే కాకుండా చల్లూరు హైస్కూల్‌కి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు రోడ్డు బాగోలేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలన్నింటిని విన్న బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, 93 బూత్ అధ్యక్షులు కర్రె నాని, 94 బూత్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, 94వ బూత్ కార్యదర్శి అర్షం శ్రీనివాస్, చిన్నమనేని నరసింహా రాజు, పుప్పాల రఘు, గొడుగు వినోద్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించారు. ఒంటెల శివ స్మరణ్ రెడ్డి (8వ), ఎస్. రిశాల్ (9వ), కే. ఓం కార్తికేయ (10వ) అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, సైన్స్‌పై విశ్లేషణాత్మక అవగాహన కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుందని, రాబోయే జిల్లా స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనపర్తిలో పట్టపగలే భారీ దొంగతనం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో పట్టపగలే దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన కొయ్యడ మధునమ్మ (వయస్సు 65) రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. ఆమె తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. లోపల బీరువా తెరిచి ఉండగా, అందులో దాచిన తులం బంగారం, 15 తులాల వెండి ఆభరణాలతో పాటు ఇంటి పట్టా పాస్ బుక్ కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు. ఈ ఘటనతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితురాలు వెంటనే స్థానికుల సహాయంతో సంబంధిత ఎస్ఐకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నవంబర్ 26న అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నవంబర్ 26వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించనున్నట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. అయ్యప్ప దీక్షలో పడిపూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, భక్తిశ్రద్ధలతో పాల్గొంటే స్వామివారి ఆశీర్వాదాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుష్పాభిషేకం, పాలాభిషేకం, పంచామృతాలతో మహాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి దీక్షాపరులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. సమావేశంలో దీక్షాపరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎన్నిక

**సూర్య, కరీంనగర్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ బాడీ కం ఎలక్షన్స్ వి పార్క్ హెూటల్లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఇందులో ఏకీగ్రీవంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా వీర్ల వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా బసరవేణి లక్ష్మణ్, ట్రెజరర్ నెమలికొండ ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా మూల వెంకటేష్ సిరికొండ శ్రీనివాస్ తిరుమలేష్ సుమతి పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. అబ్జర్వేల్‌గా తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఎఫైర్స్ ఆఫీస్ నుండి డి పవన్ కుమార్ అథ్లెటిక్ కోచ్‌ల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

## బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య, కరీంనగర్**



ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 (బాల బాలికల) బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి సి.హెచ్. హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్-17 (బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో హేమంత్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపా ధ్యాయుడు సాజన్, రాజులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా వాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తు లను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 352 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 67, హౌసింగ్ శాఖకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి. శ్రీధర్ బాబు

**సూర్య, మంథని**



మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, వెయిటరీస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలని, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథనిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో స్కానింగ్ మిషన్ ప్రారంభం**

మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్ష 80 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలు పనులను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, డి సి హెచ్ ఎస్ ఓ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

## - రాష్ట్ర, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
## - ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రారంభించిన మంత్రి

**సూర్య ధర్మారం**



మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర, ఎస్సీ. ఎస్టీ.సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ధర్మారం మండల మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో 36 లక్షల తో బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ ద్వారా నడిపిస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాలలో లేని మహిళలకు కూడా చీరల పంపిణీ ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య,ఎంపీడీవో ప్రవీణ్ డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు ఉండడం లేదు

## - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య జమ్మికుంట**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక పేద మధ్యతరగతి ప్రజలు ఆరోగ్యం విషయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు సోమవారం జమ్మికుంటలో కేంద్ర ఆరోగ్య మిషన్ సమకూర్చిన కోటి 50 లక్షల విలువైన వైద్య పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు ఇంజక్షన్లు సౌకర్యాలు లేక పేద మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులకు పోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య మిషన్ ద్వారా నిధులు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో మరిన్ని సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అని అందుకు కేంద్రం నుండి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు జమ్మికుంట రైల్వే స్టేషన్ అధునీకరణతో పాటు క్రీడా మైదానాన్ని నిర్మించడానికి కృషి చేస్తానని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన చెక్ డ్యాములన్ని నాణ్యత లేక కూలిపోతున్నాయని చెక్ డ్యామ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించి కాంట్రాక్టర్ల నుండి సొమ్ము రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులతోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుక్మాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**



రుక్మాపూర్‌లో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఈ పాఠశాల గ్రామీణ విద్యకు కొత్త దిశను చూపనుంది. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ACS అశ్విని తానాజీ వకాడే, DEO రామ్ మోండయ్య, TGEWIDC అధికారులు, MEIL ప్రతినిధులు హాజరయ్యారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు అందించిన గార్డ్ ఆఫ్ ఆనర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేయడం లక్ష్యమని చెప్పారు. నిర్మాణాన్ని నాణ్యతతో సమయానికి పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

# శాతవాహన స్నాతకోత్సవాని అభినందించిన గవర్నర్

**- విశ్వవిద్యాలయ కులపతిని కలిసిన ఉపకులపతి**

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మని కలిసి విశ్వవిద్యాలయానికి రెండవ స్నాత్తకోత్సవం జరుపుకోవడానికి అనుమతిచ్చి, స్వయంగా హాజరైనందుకు, స్నాతకోత్సవము విజయవంతం అయినందుకు ధన్యవాదాలు తెలిపి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా కులపతి జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ స్నాతకోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోపం రాకుండా అద్వితీయంగా నిర్వహించారని కితాభిచ్చారు. స్నాతకోత్సవ ఏర్పాట్లను పరిశీలించినందుకు ఉపకులపతి ఉమేష్ కుమార్ ని, విశ్వవిద్యాలయ సిబ్బందికి అభినందనలు తెలియజేసి విశ్వవిద్యాలయాన్ని బోధనలో,పరిశోధనలలో,అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాల్సిందిగా తెలంగాణలో మేలైన విశ్వవిద్యాలయంగా పేరు తీసుకురావాలని సూచించారు.

# శంకరపట్నంలో ఖరీఫ్ వరి దెబ్బ

**- అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం**

**సూర్య, శంకరపట్నం**

ఈ ఖరీఫ్ సీజన్‌కి 24,000 ఎకరాల్లో వరి సాగు జరిగింది. అయితే ఈ సారి ఋతుపరమైన పరిస్థితులు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. అకస్మాత్తుగా కురిసిన వర్షాలు, తుఫాను ప్రభావంతో కొనసాగిన ముసురు వాతావరణం పంట ఎదుగుదలకు ఆటంకం కలిగించింది. తెగుళ్లు పెరగడంతో పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడింది. ఎకరానికి రూ. 20 వేల నుండి రూ. 25 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు, చివరికి పెట్టుబడి కూడా రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా, ఈసారి అకాల వర్షాల కారణంగా 10 నుండి 14 క్వింటాళ్లు మాత్రమే ఇస్తోందని రైతులు చెబుతున్నారు. తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో వరి పంట నేలవాలడంతో కోత భారంగా మారింది. నేలపాలైన ధాన్యం కారణంగా నష్టం మరింత పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం 10 క్వింటాళ్లకు రూ. 25 వేల నుండి రూ. 27 వేల వరకు మాత్రమే లభిస్తోంది. నాలుగు నెలల పాటు రైతు కుటుంబ సభ్యులంతా శ్రమించినా చివరికి చేతిలో మిగిలేది రూ. 3 నుండి రూ. 4 వేలే అనే వాస్తవం రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. వరుస నష్టాలతో వ్యవసాయం కొనసాగించడం ఎలా సాధ్యమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోచమ్మ దేవాలయానికి గేటు వితరణ

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ నగరంలోని సీతారాంపూర్‌లో గల పోచమ్మ దేవాలయానికి కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి గేటును వితరణ చేశారు. చాలా రోజుల నుండి గేటు పాడవడంతో గమనించిన అను మల్ల చంద్రమౌళి తక్షణమే నూతన గేటును వితరణ చేశారు. గేటు వితరణ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని విలేకరులతో తెలిపారు.

### బీసీ రిజర్వేషన్ల సాధనకై
# భవిష్యత్ కార్యాచరణకు ప్రణాళిక
### - బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పోలాస నరేందర్

**సూర్య, వేములవాడ**

హైదరాబాద్ బషీర్ బాగ్ చౌరస్తాలోని సురవరం ప్రతాపరెడ్డి అడిటోరియం హాల్‌లో సోమవారం బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన బీసీ కుల సంఘాల జేఏసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, పార్టీ పర రిజర్వేషన్లతో కాదు, రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలని ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా రిజర్వేషన్ల సాధనకై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడం సరైంది కాదని, 46 జీవోను రద్దు చేసి ఎన్నికలను ఆపి,కోర్టుల్లో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని, కాదంటే బీసీ




ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని కృష్ణయ్య హెచ్చరించారు. అనంతరం మాజీ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరాలని, అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానన్న సిఎం మాట నిలుపుకొని ప్రధానిని, రాష్ట్ర పతిని కలిపించి, బిల్లుల ఆమోదంఖై ఒత్తిడి పెంచాలన్నారు. అవసరమైతే ఢిల్లీని దిగ్బంచించాలని, మాట తప్పి బీసీలను మోసగించడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. తదనంతరం బీసీ జేఏసి కన్వీనర్, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ బీసీ జనాభా దామాషా ప్రకారం మంత్రి వర్గంలో,నామినేటెడ్ పోస్టుల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బడ్జెట్లోలో వాటా,కోటా కేటాయించించాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ బలహీన వర్గాల రిజర్వేషన్ల అమలుకు, రాష్ట్ర ప్రభుత్వం బలహీనమైన జీవోల జారీతో,రిజర్వేషన్లు అమలు జరగడంలేదని,పార్టీ గుర్తులు, బీఫామ్స్ లేని పంచాయతీ ఎన్నికలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు ఆర్.వి.మహేందర్ కుమార్, యాదవ్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మహిళ అధ్యక్షులు గంగుల అంజలి, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శిలతో పాటుగా వివిధ బీసీ సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# అవినీతిరహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలి
### - రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అవినీతి రహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్టియ లోక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య రథయాత్రలో భాగంగా సోమవారం జగిత్యాల లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన బి ఆర్ ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రెండు కూడా తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని భావించిన లక్షలాదిమంది యువత తెలంగాణ ఉద్యమంలో పనిచేశారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత యువత ఆశలు అడియాసలు అయ్యాయని విమర్శించారు. భౌగోళిక తెలంగాణ ఏర్పడిందే తప్ప సామాజిక తెలంగాణ ఏర్పడలేదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ



చేయాల్సి ఉందని, 28 లక్షల మంది యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా కృషి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని ఆ దిశగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించడంతోపాటు వారికి ఉపాధి కల్పించే విషయంలో తమ పార్టీ తెలంగాణలోని అన్ని జిల్లాలలో జాబ్ మేలాలను నిర్వహించి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో యువతకు ఎక్కువ సీట్లు కేటాయించి అన్ని విధాల ప్రోత్సహిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, చివరికి రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను కూడా ప్రభుత్వ దారి మళ్లించడం అన్యాయమన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్యం చేసి వారిని రాజకీయ అధికారానికి దగ్గర చేయడం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఎల్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషబ్ జైన్, హసన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ లో వర్చువల్ ఎవల్యూషన్ పరీక్ష నిర్వహణ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల పట్టణంలోని శ్రీ గ్రీను వుడ్ పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు సిబిటి పద్ధతిలో వర్చువల్ ఎవల్యూషన్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ సిబిటి పద్ధతి ద్వారా మారుతున్న కాలంలోని నూతన టెక్నాలజీకి అనుగుణంగా ప్రశ్నాపత్ర మార్పులు,ప్రశ్నల తీరు, టెక్నాలజీ ద్వారా సమాధానాలు ఎలా రాబట్టాలి, తక్కువ టైంలో ఎక్కువ చిన్నచిన్న టిప్స్ ద్వారా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఆనుగుణంగా ఐఐటీ,నీట్,జెఈ ఈ బోధన నిర్వహిస్తున్నామని,విద్యార్థుల్లో దీని ద్వారా సృజనాత్మకత నైపుణ్యాలు, పెరుగుతున్నాయని అన్నారు.రాబోవు తరగతులలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.దీని ద్వారా ప్రతి విషయం క్షుణ్ణంగా అర్థం చేసుకొని విద్యార్థి పూర్తిగా సమాధానాన్ని రాబట్టగలుగుతాడని, ప్రతి సబ్జెక్టు పట్ల అవగాహన పెరుగుతుందని, సమయపాలన, ప్రశ్నల సరళి, టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థి దృష్టి సారించగలరని తెలిపారు.

## మహిళ అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
### - మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**సూర్య, పెగడపల్లి**

మహిళల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా చైర్మన్ రాములు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండల సమైక్యలకు బస్సు సర్వీసులు, సోలార్ ప్రాజెక్టులు పెట్రోల్ బంకులు, వడ్డీ మాఫీ ఇలాంటి ప్రోత్సకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్ కుమార్ ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఐకెపి ఎపిఎం రవి వర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వోరగల శ్రీనివాస్, నాయ కులు చాట్ల విజయభాస్కర్, బండారి శ్రీనివాస్,కడారి తిరుపతి, ఐలేని వంశీధర్ రావు, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, ముదిగంటి పవన్ రెడ్డి,బాలసాని శ్రీనివాస్,మహిపాల్ గౌడ్ పాల్గొన్నారు.



## భార్య మరణానికి కారణమైన నిందితుడిని అరెస్ట్ చేయండి
### - సిఎంకు మృతురాలి భర్త ఆవేదనతో విజ్ఞప్తి

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన బాకారపు పరశురాములు తన భార్య బాకారపు ఉమ మరణానికి కారకుడైన జింక అశోక్‌ను తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గవర్నర్‌కు, అలాగే ఐజీ, డిజిపి, కరీంనగర్ కమిషనర్‌లకు లేఖల ద్వారా తీవ్రంగా విజ్ఞప్తి చేశారు.పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం...మార్చి 6న మానకొండూరు మండలం చెంజర్ల గ్రామానికి చెందిన జింక అశోక్ వివాహ ఊరేగింపులో పాల్గొంటూ నిర్లక్ష్యంగా కారు నడిపి తన భార్య ఉమను ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందేలా చేశాడు.ఈ ప్రమాదంలో మరో పలువురు గాయపడినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.పరశురాములు ఆరోపణల మేరకు నిందితుడు అశోక్ లైసెన్స్ లేకుండానే వాహనం నడపడం, ఉద్దేశపూర్వకంగా వ్యవహరించినట్లు సూచనలు ఉన్నాయని తెలిపారు. గ్రామస్తుల సాక్ష్యం, స్థానిక పోలీసులకు ఫిర్యాదు ఉన్నప్పటికి, అశోక్‌ను ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం పై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. నిందితుడికి రాజకీయ ఆశ్రయం ఉండటం వల్లనే తనపై ఒత్తిడి, బెదిరింపులు కొనసాగుతున్నాయని పరశురాములు తన లేఖలో పేర్కొన్నారు. ఈ కేసులో న్యాయం జరగాలని, నిందితుడిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొడుకు జ్ఞాపకార్థం బస్ షెల్టర్ నిర్మాణం

**సూర్య మంథని**




మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన సామాజిక కార్యకర్త పిల్లి సత్తయ్య తన పెద్ద కొడుకు కీ.శే. సాయికిరణ్ గత సంవత్సరం మరణించడంతో నేడు సంవత్సరికం రోజున బస్సు షెల్టర్ నిర్మించి ఆదర్శంగా నిలిచాడు.తమ కొడుకు జ్ఞాపకార్థం స్వంత ఖర్చులతో నాలుగు రోడ్ల ప్రధాన కూడలి అయిన మంథని-గోదావరిఖని ప్రధాన రహదారిపై బస్ షెల్టర్ నిర్మించి ప్రజలకు అంకితం చేశారు.సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బస్ షెల్టర్ వర్షం-ఎండలలో ప్రయాణికులకు పెద్ద ఉపయంగా మారనుందని తెలిపారు, వాడ ప్రజలకు ఉపయోగపడే పని చేయాలని మా కొడుకు ప్రేమగా గుర్తుండాలని ఈ సేవ చేశాను అని సత్తయ్య తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు.పోచమ్మ వాడ ప్రజలు ఈ కొత్త బస్ షెల్టర్ ప్రారంభించిన ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్షరాబ్యాసం...


**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు, ఆరోగ్య సూత్రాల మీద, ఆకు కూరగాయలు వాటి ప్రాధాన్యత బలమైన ఆహార పోషకాల విలువలపై తెలుపుతూ వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంల అంగన్వాడీ టీచర్ సైన్ల రజిత గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూస కుటుంబానికి పరామర్శల వెల్లువ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన కూస రాజు, కూస సతీష్ లను సోమవారం పలువురు నాయకులు పరామర్శించారు. ఇటీవల కూస రామన్న అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామన్న చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామన్న మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడేపు జనార్దన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల, నాయకులు గుడ్ల శ్రీనివాస్, పాలకుర్తి పరశురాములు, ముస్కు శ్రీనివాస్, జంగ రాజయ్య, బాల శివప్రసాద్, గుడ్ల నరేష్, మంద రాంరెడ్డి తదితరులున్నారు.

# అరులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ

**సూర్య మల్యాల**



అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళ శక్తి చీరలు అందజేస్తామని చొప్పదండిఎ మ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు మల్యాలమండలంలోని రైతు వేదికల్లో తెలంగాణ ప్రగతి కింద ఇందిరమ్మ మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు పేదలకుఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మార్వో వసంత ఎంపీడీవో స్వాతి ఏపీవో దేవరాజ్ మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి మల్యాలతక్కలపెల్లి సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి తొట్ల చంద్రశేఖర్ జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ యువజన మండల శనిగారపు తిరుపతి మాజీయువజన అధ్యక్షులు కంచర లక్ష్మణచారి నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక లక్ష్మణ్ ముత్యాల నరసింహారెడ్డి దిండు ప్రవీణ్ కుమార్ తాళ్ల హరినాథ్ శ్రీకోటి శ్రీకాంత్ ముప్పారపు సాగర్ దూడం రామాంజనేయులు అగంతపు వంశీ నూలుగొండ సురేష్ సుల్తాన్ సుదర్శన్ నక్క అనిల్ కటకం వినయ్ నాగుల పేటసంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో దొంగల బీభత్సం

**- 5ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీ**
**- 8 తులాల నర బంగారం, 60 తులాల వెండి, రూ.82 వేలు అపహరణ.**
**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి నాగేంద్ర చారి**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో ఆదివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇల్లే టార్గెట్ గా తాళాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు అందిన కాడికి దోచుకెళ్ళారు.5 ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరికి పాల్పడ్డ గాని రెండు ఇళ్లలో మాత్రమే చోరీ జరిగింది. రాజుపేట గ్రామానికి చెందిన శుద్ధ దేవవ్వ దిడ్డి మనేవ్వ, బండి నచ్చవ్వ బండి వెంకటి, దిద్ది కిష్టయ్యలా ఇళ్లలో తాళాలు పగలగొట్టారు. కొందరు ఇండ్లకు తాళం వేసి శుభకార్యాలకు మరికొందరు బంధువుల ఇళ్లకు వెళ్లారు.దేవవ్వ మాత్రం ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న వారి అక్క ఇంట్లో నిద్రించింది. అయితే దేవ అక్క ఇంటికి గొళ్ళెం వేసి దేవవ్వ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మరో ముగ్గురు ఇలా తాళాలను దొంగలు పగలగొట్టి లోనికి వెళ్లి దొంగతనానికి ప్రయత్నిస్తుండగా సమీప ప్రజలు మేలుకొని కేకలు వేయడంతో దొంగలు పారిపోయినట్లు తెలుస్తోంది. దేవవ్వ ఇంట్లో 4 తులాల బంగారు ఆభరణాలు 50 తులాల వెండి అభరణాలు, రూ. 50వేల నగదు ను దొంగలు ఎత్తుకెళ్లారు. మణేమ్మ ఇంట్లో తులం నర బంగారం 10 తులాల వెండి రూ. 32వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి వచ్చి పరిశీలించారు. డాగ్స్ స్కాడ్ క్లూస్ టీం బృందం తనిఖీ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం సూర్యనారాయణ రాజా సేవలు మరువలేనివి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఓసీపీ ల జిఎం డి.వి. సూర్యనారాయణ రాజా సేవలు మరువలేనివని డైరెక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమల రావు అన్నారు. ఆర్జీ-2 డివిజన్లో పర్యటించిన ఓసీపీల జిఎం డి.వి. సూర్యనారాయణ రాజా ఈ నెలలో పదవీ విరమణకు సిద్ధమవుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. సాంకేతిక విజ్ఞానం, ఓసీపీ ప్రాజెక్టుల అభివృద్ధిలో చేసిన పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎం బండి వెంకటయ్య, ఎస్వోటు జిఎం ఎం.రాముడు, ఎజిఎం(పర్సనల్) పి. అరవింద్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం రామ్ రెడ్డి,ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కోనరావుపేట**



పోలీసుల సేవలు, విధులపై ఎస్సై ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పిస్తూ, పోలీస్ సేవలను వివరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ప్రజలకు చేస్తున్న వైద్య సేవలపై, మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకి అందించే తీరును పలు సేవలను ఎంపీడీవో తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజలకు సేవ చేయాలంటే చదువు ఒక్కటే మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో మదన్ లాల్, ఉపాధ్యాయులు విజయ్, రాము ,వెంకటేష్,సంజీవ్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రంగాపూర్ కల్వరి టెంపుల్లో సోమవారం ముందస్తు కొతకాల పండుగ, క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రవచనాలను వివరించారు. క్రీస్తు గీతాలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ నెల్సన్, రెవరెండ్ కె. సీమోను బాబు, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జయపాల్ రెడ్డి, డాక్టర్ జైదా ప్రకాష్, పుష్పలత,రవి కుమార్, తూముల రాజేశ్వరి, వినయ్, రక్షిత, స్వామి దాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఉత్తమ క్రమశిక్షణ ఆత్మ విశ్వాసాన్ని పెంపోందిస్తుంది

**- సరస్వతి హై స్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్**

**సూర్య గంగాధర**




విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసాన్ని పెంపోందిస్తుందని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ అన్నారు.మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆదివారం కరీంనగర్ లోని సిద్దార్థ హైస్కూల్ లో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని సరస్వతి హైస్కూల్ కు చెందిన 21మంది విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాదించారు. ఈ పతకాలు అడిషనల్ డిసిపీ బీంరావు చేతుల మీదుగా అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్బంగా మాట్లాడుతూ చదువుతో పాటు కరాటేలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాని అభినందనలు తెలిపారన్నారు. పాఠశాల విద్యార్థులు వర్షిణి,లింగంపెల్లి మణికంఠలు బ్లాక్ బెల్టులు సాదించారన్నారు. మిగిత విద్యార్థులు వివిధ స్తాయి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించిన్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ మాధవి కరాటే శిక్షకుడు శ్రీనివాస్,మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కె.వసంత్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన గాజేంగి నందయ్యను భక్త మార్కండేయ దేవాలయంలో సోమవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎవరికీ ఏ సహాయం కావలిసి వచ్చినా నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జీవో 46 ప్రతులను దహనం చేసిన బీసీ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి తహసీల్ చౌరస్తాలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు జీవో నం 46 ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం బీసీ నాయకుడు చింతల గంగాధర్ మాట్లాడుతూ రేపు తెలంగాణ లో జరగబోయే సర్పంచి ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పరిమితి 50 శాతంకు మించకూడదనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 విడుదల చేయడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. చట్టబద్ధత లేని జీవోలు నిలువవని తెలిసి ఎన్నికలకు ముందు అడ్డుగోడలు హామీలు ఇచ్చి, మళ్ళీ కోర్టు పరిధిలోకి తీసుకెళ్ళి బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేసిందని వారున్నారు. చట్టబద్ధత లేని జీవోలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించలేక, అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో బీసీలు బలిపశువులౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. జీవో నం 46 ను వెంటనే రద్దు చేసి జీవో నం 9 కు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల నాగరాజు, జిల్లా కార్యదర్శి గుగ్గిల్ల సత్యనారాయణ, జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగం జలజ, యువజన విభాగం అధ్యక్షుడు బాజోజు ముకేష్ ఖన్నా, పెండెం గంగాధర్, గంగిపెల్లి వేణుమాధవ్, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమైన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. పార్టీలోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందని, ప్రతి గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్పై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పుడు నుండే ప్రజల్లోకి వెళ్ళి మమేకత పెంచుకోవాలని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెస్ యజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యోగుల నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్‌లో పని చేస్తున్న కార్మికులు ఉద్యోగులకు పదోన్నతులను, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు.కోపరేటివ్ సెక్టార్ లో పనిచేస్తున్న సెస్ లోని కార్మికులు,ఉద్యోగులకు వెంటనే పదోన్నతులను,అసిస్టెంట్ హెల్పర్ పేరును జూనియర్ లైన్మెన్,ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అసిస్టెంట్ హెల్పర్లు నిరసన ర్యాలీని చేపట్టారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా సెస్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.సెస్ మేనేజ్మెంట్,పాలకవర్గానికి వ్యతిరేకం



గా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శి నాలువాల స్వామి హాజరై ప్రసంగించారు.ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న అసిస్టెంట్ హెల్పర్ల కు పదోన్నతులు కల్పించాలని, అసిస్టెంట్ హెల్పర్ల పేరును తొలగించి జేఎల్ఎంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో పనిచేస్తు మరణించిన గ్రామీణ ఎలక్ట్రిసిటీ వర్కర్ కారుణ్య నియామకాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఒకే క్యాడర్లో 6 నుండి 18 సంవత్సరాలు సేవలందిస్తున్న ఉద్యోగులను ఎంపీడీఎస్ఎల్‌లో అమలవుతున్న విధంగా మానిటర్ బెనిఫిట్స్ అందించాలని,ప్రతి ఉద్యోగికి నాణ్యమైన రక్షణ పరికరాలు అందించాలని కోరారు.అసిస్టెంట్ హెల్పర్ల సమస్యల్ని పరిష్కరించకుంటే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి ఆధ్వర్యంలో యజమాన్యానికి మెమోరాండం సమర్పించే సందర్భంలో నాయకుల పై సెస్ చైర్మన్ దురుసుగా ప్రవర్తించడం పై నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడం రమణ,ముషం రమేష్, ఎగుమంటి ఎల్లారెడ్డి, అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 15 వేల టన్నుల ఉత్పత్తి వరకు పెంచే దిశగా చర్యలు చేపట్టాలి

## - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ప్రతి రోజుకు 15 వేల టన్నుల ఉత్పత్తి వరకు పెంచే దిశగా చర్యలు చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న(ఐఆర్ టిఎస్) బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం విజయ్ భాస్కర్ రెడ్డి పుష్పగుచ్చం అందజేస్తూ ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ మత్స్యగిరి నరేందర్‌తో పాటు పలువురు అధికారులు ఈ సందర్శనలో భాగమయ్యారు. సందర్శన సందర్భంగా ఉత్పత్తి, బొగ్గు నాణ్యత, సేఫ్టీ ప్రమాణాలు మరియు మైనింగ్ కార్యకలాపాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బదావత్ వెంకన్న జాదవ్ సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 12,000 టన్నుల ఉత్పత్తి జరుగుతుండగా,



లక్ష్యాల సాధనలో భాగంగా దీనిని 15,000 టన్నుల వరకు పెంచే దిశగా చేపడుతున్న చర్యలను ఆయన పరిశీలించారు. జి-10, జి-11, జి-13 గ్రేడ్ల బొగ్గు నాణ్యతను ప్రివెంటివ్, సెలెక్టివ్ మైనింగ్ ద్వారా కాపాడుతున్న విధానాన్ని కూడా ఆయన ప్రశంసించారు. బ్లాస్టింగ్, ఎక్స్‌ప్లోరేషన్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి సాంకేతిక రంగాల్లో మహిళా ఉద్యోగులు ధైర్యంగా, నైపుణ్యంతో పనిచేస్తున్న తీరు, మైనింగ్ వంటి కఠిన పరిస్థితుల్లో మహిళలు చూపుతున్న ప్రతిభ నిజమైన మహిళా సాధికారతకు ప్రతిరూపమని ఆయన అభినందించారు. అనంతరం గోలేటి సిహెచ్ పి, అసిఫాబాద్ రోడ్ రైల్వే లోడింగ్ సైడింగ్‌ను సందర్శించారు. ఏరియా జీఎం, సిహెచ్ పి ఇంచార్జ్ కోటయ్య తో కలిసి రేకు లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. రోజుకు నాలుగు రేకుల డిస్పాచ్‌కు అవసరమైన ఏర్పాట్లు, లోడింగ్ వేగం మరియు సమన్వయ విధానాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోలేటి సిహెచ్ పి లో 6000 టన్నుల అదనపు ఏజిఎల్ నిల్వ సౌకర్యం ఏర్పాటు అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది గ్రేడ్ సెపరేషన్‌ను మెరుగు పరచడంతో పాటు మల్టిపుల్ హ్యాండ్లింగ్‌ను తగ్గించి రైలు రేకుల లోడింగ్‌ను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే 2.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో ఉన్న గోలేటి కొత్త ఓసీపీ ప్రాజెక్టు ప్రస్తుతం ఫేస్-1 పర్యావరణ అనుమతి దశలో ముందుకు సాగుతుందని అధికారులు ఆయనకు వివరించారు.

# ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌తో నిజమైన ఆదివాసులకు న్యాయం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ఎస్టీలు కానీ కులాలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నిజమైన ఆదివాసీలకు న్యాయం జరగాలని అన్నారు. ఎస్టీలు కానీ కులాలు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఎస్టీ హోదా ఆదివాసి ఎరుకలతో పాటు ఇతర ఆదివాసి తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన లంబాడీలకు రాజకీయ పార్టీలలో పార్టీ పదవులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు నామినేటెడ్ పదవులు పొందుతున్నారు. రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని 1976 తర్వాత వచ్చిన లంబాడీలను ఎస్టీ హోదా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీలు ఇతర రాష్ట్రాల నుంచి వలస రావడం వల్లనే ఇతర తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక అభివృద్ధి చెందలేక పోతున్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, కూతాడి శ్రీనివాస్, కూతాడి శ్రీనివాస్, రేవెల్లి రాజలింగం, కుతాడి కుమారస్వామి, బండి సమ్మయ్య, కూతాడి తిరుపతి, లోకిని పూర్ణ చందర్, కేతిరి రాజశేఖర్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తనుగుల చెక్ డాం ధ్వంసంపై అన్ని కోణాల్లో విచారణ

## - హుజురాబాద్ ఏసీపీ మాధవి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మండలం తనుగుల మానేరు వాగుపై ఉన్న చెక్ డాం ధ్వంసమైన ఘటనలో అన్ని కోణాల్లో విచారణ జరుగుతున్నట్లు హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు సోమవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 22న ఇరిగేషన్ డి ఈ పాలకుర్తి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెక్ డ్యామ్ ధ్వంసం కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు ఈ ఘటనతో మూడు కోట్ల మేర నష్టం వాటినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు సోమవారం రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాజం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ సభ్యుల బృందం ధ్వంసమైన చెక్ డాం నమూనాలు సేకరించారని తెలిపారు. గ్రామస్తులను విచారించగా రాత్రిపూట శబ్దం వచ్చినట్లు తెలిపారని ఆ సమాచారాన్ని కూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు అదేవిధంగా అనుమానితులను అదుపులో తీసుకొని విచారణ జరుపుతున్నామని ఏసిపి తెలిపారు అధికారికంగా సివిల్ ఇంజనీర్ల బృందం తో కూడా విచారణ జరిపించి అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి చెక్ డాం కేసులో నిర్ధారణ రానున్నట్లు తెలిపారు ఈ ఘటనపై ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు సహకరించాలని ఏసిపి మాధవి సూచించారు సమావేశంలో సిఐ రామకృష్ణ ఎస్సై పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామంలో 33/11కెవి సామర్థ్యం గల సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సబ్ స్టేషన్ ఏర్పాటుతో కోనాపూర్, సూరంపేట, గంగారాం తండా,అలాగే పంప్ హౌస్ కు లబ్ది చేకూరుతుందని తద్వారా తిరుమలపూర్ సబ్ స్టేషన్ పైన అధిక లోడ్ భారం తగ్గి వినియోగదారులకు నాణ్యమైన ఇరువై నాలుగు గంటల విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మల్లన్నపల్లి సర్పంచ్ బరిలో యువ నాయకుడు తోటరాజు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచేందుకు యువ నాయకుడు తోట రాజు ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తగా తన మొదటి అడుగుతో మొదలైన ప్రస్థానం అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ నాయకుడిగా సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ తనదైన శైలితో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతి సంవత్సరం దాతృత ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలు తన వంతు సాయంగా బ్లాంకెట్ డొనేషన్స్ బ్లడ్ డొనేట్ చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన నాకు కష్టసుఖాలు తెలుసునని, చిన్నతనం నుండి గ్రామంలోనే ఉంటున్నందున గ్రామ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తనకు అవకాశం ఇస్తే గ్రామ సమస్యలపై పోరాడి మల్లన్న పల్లె గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు సదయ్య గౌడ్ పరామర్శ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కూస రాజు,సతీష్ తండ్రి కూస రామయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం రాత్రి కూస రామయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పరామర్శించారు. ముస్కు సంజీవులు,ముస్కు రామన్న, కరుణాకర్ రెడ్డి,బీజేపీ నాయకులు గుడ్ల నరేష్,మంద రాజిరెడ్డి, ధరణి మణికంఠ చారి, ఉప్పుల ప్రదీప్, పెంతల రమేష్ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలి

**సూర్య, కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన విడుదల చేసి యువతను ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టె కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ యువత వ్యాపార రంగాలలో రాణించాలంటే ప్రభుత్వ సహకారంతోనే సాధ్యం అవుతుందని గుర్తించి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని యువతను పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలి

**సూర్య, కొత్తపల్లి**



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్,సామాజిక సేవకులు, బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు అన్ని జనరల్ స్థానాలలో కూడా పోటీ చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# పత్తి అమ్మే రైతులు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

## - మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి

**సూర్య, చొప్పదండి**

పత్తి అమ్మే రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి చొప్పదండి మార్కెట్ కార్యదర్శి ఎల్. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ పి సి ఎల్ మోడ్ వెరైటీ ద్వారా కొనుగోలు చేస్తామని సీసీఐ వారు లిఖిత పూర్వకంగా తెలిపారని పేర్కొన్నారు.రైతులు గమనించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని కోరారు.

# మాటలు కాదు చేతలు కావాలి

**- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, పెండింగ్ పనులు పూర్తి చేయడంలో మంత్రి పొన్నం అలసత్వం**

**- బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలంలోని మండల ప్రజా పర్షత్ ముందు బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఎన్నికలప్పుడే రాజకీయాలు మిగతా సమయంలో అభివృద్ధిలో కలిసి రావాలన్న మాటలు ఏమైనట్టు???బిఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందనే గతంలో మంజూరైన పనులు పూర్తి చేయడం లేదు .ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భారీ అవినీతి ఇందిరమ్మ చీరలు మహిళా గ్రూప్ సభ్యులకి ఇస్తే, మిగతా మహిళల సంగతి ఏమిటిని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా.,మాటలు కాదు చేతుల్లో పనితనాన్ని చూపించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, మండలంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేయడంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ సోమవారం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఎంపీఓ కిరణ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మండలంలోని రేకొండ ఎగ్లాస్పూర్ రోడ్డుకు 2. కోట్ల 10 లక్షలు, ఉల్లంపల్లి సుందరగిరి రోడ్డు 2. కోట్ల 20 లక్షలు, రామంచ ముదిమాణిక్యం రోడ్ల నిర్మాణానికి విధులు మంజూరు చేసి శిలాఫలకాలు వేసి టెండర్ ప్రక్రియ చేశామన్నారు, ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయని అన్నారు. టెండర్లు వేరే వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 2 రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎందుకు ఈ పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 2. కోట్ల 50 లక్షలు మంజూరు అయిన మౌలిక సదుపాయాలు,కుల సంఘాల భవనాలు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. ఇందుర్తి కోహెడ కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భారీ అవినీతి చేసుకుందనీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మహిళా గ్రూపులో ఉండే వారికి మాత్రమే చీరల పంపిణీ చేస్తే ఎలా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఇందిరమ్మ చీరల ప్రతి మహిళకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి ఇచ్చిన హామీలు, పెండింగ్లో ఉన్న అన్ని పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ రేకొండ గ్రామాల్లో రోకొండ ఎగ్లాస్పూర్ రోడ్డు నిర్మించక గ్రామస్తు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మంత్రి పొన్నం చోద్యం చేస్తున్నారని మండిపడ్డారు. రేకొండ గ్రామస్తులతో మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. పెండింగ్ పనులను పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి , రైతు సమన్వయ సమితి చైర్మెన్ పెనుకుల తిరుపతి, జక్కుల రవి , సన్నీల వెంకటేశం, మిట్టపల్లి మల్లేశం, కృష్ణమాచారి, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, అనుమాండ్ల సత్యనారాయణ, శివ ప్రసాద్, షిరాజ్, పిల్లి వేణు, కొమ్ము కొమురయ్య, మక్బూల్ పాషా,సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నదని ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. కార్మిక హక్కులను కాలరాసున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలనీ, ఓసీపీ-1 ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ లో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఐఎన్టియుసి అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ల ఆదేశాల మేరకు జరగనున్న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో నల్ల బ్యాడ్జీలను ధరిస్తూ ఉద్యోగులందరూ నిరసన తెలపాలని, ఈ నిరసనలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల రక్షణకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, రమేష్, రాంచందర్ రావు, కొండల్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి జేఎన్టీయూహెచ్ యంగ్ అచీవర్ అవార్డు

**- డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబు, కేశవరావు ల ప్రత్యేక ప్రశంసలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనివర్సిటీ లో డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యూనివర్సిటీ లో జరిగిన స్థానాలకు ఎదిగిన 19 మంది పూర్వ విద్యార్థులకు యంగ్ అచీవర్ అవార్డుని ప్రదానం చేశారు. జేఎన్టీయూ పూర్వ విద్యార్థుల్లో ఒకరైన త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి ప్రధానం చేశారు. జేఎన్టీయూ కొండగట్టు నుంచి నుంచి అవార్డుని గెలుచుకున్నది ఒక్కడే అవడం గర్వంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, జేఎన్టీయూ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, ప్రభుత్వం పెద్దలు కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ చూసి, త్రీడీ పిల్లర్ పైన ఉత్సాహంగా నిలుచొని ఫోటోలు దిగి, ఎంతగానో ప్రశంసించారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలి

**- డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని డైరెక్టర్(ఈఅండ్ఎం) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా లో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు పర్యటించారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్తో కలిసి శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని క్వారీలో పర్యటించి సందర్శించారు. ఈ సందర్భంగా కోల్ బెంచ్లు, గని కార్యకలాపాలు, భద్రతా చర్యలు, యంత్రాల వినియోగం వంటి అంశాల పై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియాలోని 6 భూగర్భ గనుల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి గని సాధించవలసిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాల అమలు, ఉద్యోగుల సంక్షేమంపై విభాగాధిపతులకు దిశా నిర్దేశం చేశారు.



## 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలి

**- బిసి జేఏసి బైక్ ర్యాలీ**

**సూర్య, హుజురాబాద్**




కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బిసిలకు రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు జరపాలని బిసి జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిసి జేఏసి ఆధ్వర్యంలో నాయకులు 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లును తాము ఆమోదించినప్పటికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించనందున తాము పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామనడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాము కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగానే బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్ట ప్రకారము సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్స్ చట్ట ప్రకారం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే తమ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, చిలకమారి శ్రీనివాస్, ఓడ్నాల ప్రభాకర్, ఎర్రబొజ్జ నారాయణ, చల్లూరి రఘుచారి, రావుల సురేందర్, రమేష్, శివాజీ, సాగర్, మధుకర్, ప్రవీణ్, సమ్మయ్య, రజనీకాంత్, శ్రీకాంత్, ఓదెలు, మాడుగుల ఓదెలు, ఎర్ర శ్రీధర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళామణులకు పెద్దపీట

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, ఏం ఆర్ ఓ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళ సంఘాల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## వాగొడ్డురామన్నపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని వాగొడ్డురామన్నపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ధర్మకర్త కారింగుల రాజేందర్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల, వివో ల ద్వార మహిళలకు “ఇందిరమ్మ చీరలను“ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకి కానుకగా చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఇచ్చిన చీరలు నాసిరకంగా ఉండి పిల్లలు ఊగే ఊయలలకె పరిమితం అయి వృదా అయినాయని, ఇప్పుడు ఇచ్చిన చీరలు నాణ్యమైన విధంగా ఉండి ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. మహిళలు సైతం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంతో ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయి, మహిళా సంఘాల సీఎ, గ్రామంలోని ఆడబిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డలకు కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడ బిడ్డలకు కానుకగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని పెంబట్ల,కోనాపూర్ గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యాపారాల్లో రాణించి కోటీశ్వరులు కావాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు.మహిళలు ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అలాగే పెంబట్ల,కోనాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 13 లక్షల 80 వేయిల రూపాయల,13 లక్షల 80 వేయిల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు.కోనాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంబించారు. అలాగే పది మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, ఎంపీడీవో సలీం,తహసీల్దార్ వహీదుద్దీన్, డిఇ మిలిందు, ఏఈ రాజా మల్లయ్య,ఏపీఎం చంద్రకళ,రెవిన్యూ పరిశీలకులు వడ్డేపల్లి వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్,రాజేందర్ రెడ్డి,సుధాకర్ రావు,మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్,ఎనగందుల మల్లేష్,సుధాకర్ రావు,మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములు మాత్రమే తీసుకుంటామంటే ఊకునేది లేదు

## - రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సేకరించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి వినతిపత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్టు విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రాజాపూర్ గ్రామం తో పాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామగిరి మండల మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సంస్థ సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి వినతి పత్రం అందచేశారు. ఓసీపీ–2 ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా  రామగిరి మండలం బుధవారం పేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారని, దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదుపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు.. ఇప్పుడు మరోసారి



కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు.. రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, మంగళ్ పల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్దంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూమలు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమో.. లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను సైతం ఉరికించిన చరిత్ర మా గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బుద్దార్థి బుచ్చయ్య, పూదరి శ్రీనివాస్, పోనంపెల్లి రవి, హైకోర్టు అడ్వకేట్ మడిపల్లి వెంకటేశం, అరెల్లి మహేందర్ గౌడ్, దాడి శ్రావణ్,  అభిలాష్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అష్ట దిగ్బంధనం చేస్తున్న... ఆ "గనీ" అక్రమ కట్టడాలు

## - కలెక్టర్ పర్యవేక్షణ చేస్తున్న... - బోర్ యంత్రం సీజ్...జెసిబిలు పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 విస్తరణ కొరకు రామగిరి మండలం రాజాపూర్ గ్రామాన్ని అధికారులు అష్టదిగ్బంధనం చేస్తున్న అక్రమ కట్టడాలు ఆగడం లేదు. సింగరేణి సంస్థ ఈ గ్రామాన్ని తీసుకోవడానికి జిల్లా కలెక్టర్‌కు రిక్వెషన్ ఇచ్చింది. రాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుధవారంపేట రెవెన్యూ, ఆదివారం పేట రెవెన్యూ కలిసి ఉన్నాయి. రాజాపూర్ గ్రామ పరిధిలో సుమారు 50 ఎకరాలలో సుమారు 5 వందల గృహాలు ఉన్నట్లు తెలిసింది. అదే విధంగా సుమారు 409 ఎకరాల వ్యవసాయ భూమి తీసుకున్నారు. ఈ క్రమంలో అక్రమ కట్టడాలు



వెలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో పెద్దపల్లి డీపీవో వీరబుచ్చయ్య, తహసీల్దార్ పర్నంది సుమన్ ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించి తిరిగి వెళ్లిపోయారు. ప్రస్తుతం రాజాపూర్ పర్మినెంట్ నెంబర్(ఆర్ పిఎన్), రాజాపూర్ టెంపరరీ హౌస్(ఆర్ టి హెచ్) అనే గృహాలకు రెవెన్యూ అధికారులు నెంబర్ వేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా రాజాపూర్ గ్రామాన్ని తనిఖీ చేశారు. వ్యవసాయ బావులు తవ్వుతున్న 5 జెసిబి లను సీజ్ చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఇక పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా గృహాలు నిర్మిస్తున్న వారి వద్ద ఉన్న తట్టలు, పారాలు గుంజుకోగ మహిళలు అడ్డు తిరిగి వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. ప్రైవేట్ వీడియో గ్రాఫర్ గృహాల వీడియో తీస్తున్నాడు. ప్రతి రోజు పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసులు, సింగరేణి అధికారులు అష్ట దిగ్బంధనం చేసిన ఎవరి పని వారే చేసుకుంటు పోతున్నారు.

# మహిళలందరికి ఇందిరమ్మ చీరల పంపిణి

## - మండల అభివృద్ధి అధికారి చిరంజీవి

**సూర్య,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళ ఉన్నతి,తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలందరికి చీరలను అధికారులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బాలు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి మాట్లాడుతూ గ్రామాలలోని మహిళా సంఘాల సభ్యులకు,18 సంవత్సరాలు నిండి, రేషన్ కార్డులో పేరు ఉన్న అందరికి చీరలు పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుష్మ,ఏపిఎం నరహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు పద్మయ్య,దేవా దాస్,సి సి లు గంగారాం,సుజాత,లావణ్య, గ్రామ పంచాయితీ కార్యదర్సులు, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు దాసరి పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత పలు కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన కూస రామయ్య ఇటీవల మృతి చెందిగా ఆయన కుమారులు కూసరాజు ,కూస సతీష్ లను,మోట్లపెల్లి మాజీ ఎంపిటిసి బోళ్ల మల్ల శంకర్  తల్లి మృతి చెందగా శంకర్ కుటుంబ సభ్యులను, గంగారం ఇమ్మడి శ్రీనివాస్ వాళ్ళ అత్తమ్మ తొడుపు నూరి మణెమ్మ, పెగడపల్లి గ్రామానికి చెందిన నూనేటి కుమార్ బాపమ్మ  మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ బైరం రమేష్, జక్కే రవీందర్ గౌడ్, గోనే శ్యామ్, మాజీ ఎంపిటిసిలు కొల్లూరి రాజమల్లు, కదురు సతీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సుంకం రవీందర్ రెడ్డి, నవీన్ యాదవ్, ఈర్ల శ్రీనివాస్, ముస్కు తిరుపతి, సంపత్, తిరుపతి గాదర్ల రవీందర్, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**సూర్య మల్లాపూర్**

బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సెలర్ మానస ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బాల్య వివాహ చట్టం– 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని శిక్ష అర్హులు అవుతారని అన్నారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలు తల్లీబిడ్డకు శ్రేయస్కరం కాదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని బాల్యవివాహాల పై సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా వుంచుతామని అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# కరాటేలో కంఫర్ట్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్  పూర్ మండల కేంద్రానికి చెందిన కంఫర్ట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అద్వితీయ ప్రతిభకనబర్చారు. ఈ పోటీల్లో 16 మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. వీరిలో ఎం. సాద్విక (5వ తరగతి)గోల్డ్ మెడల్, ఎన్. శివమనిష్ (5వ), అదిబా తబస్సుమ్ (4వ), బి.శివ మనీష్(5వ), ఎస్. హర్షిత్ (6వ) సిల్వర్ మెడల్, ఎ.శివకుమారస్వామి), కె. అనుదీప్ (6వ), ఇcకామహీన్ (5వ), కె. రోహిత్ (6వ), యు ఆశ్రిత్రుద్ర (3వ ), జి. రితిక (శ్రీ (2వ), బి అశ్విత్ (6వ) బ్రాంజ్ మెడల్, ఎ.శ్రీకాంత్ (5వ), బి. నిత్యశ్రీ (5వ), టి. అద్విత్ (5వ), టి. శివన్షిత (3వ) పతకాలను సాధించగా  వారికి ప్రముఖ కరాటే గ్రాండ్ మాస్టర్ కర్ర వెంకటేష్, టోర్ని చైర్మెన్ బండారి సంతోష్ అందజేశారు, విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్నకొండ వినయ్ కుమార్, సౌమ్యలు అభినందనలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళాకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజూరాబాద్**



ఈ నెల 28న కళాభారతిలో జరిగే తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సు పోస్టర్ ను సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ ప్రాంత కళాకారులు అధిక సంఖ్యలో ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్, తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాట్ల నిర్మల, జిల్లా ఇంచార్జి బైరి చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రుద్రారపు రామచంద్రం, అందేసి నారాయణ, దాట్ల మోహన్, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**సూర్య, గొల్లపల్లి**



అర్హులైన ప్రతి ఒక్కరికీ  ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో లబ్ధిదారులైన ఆవుల సాయమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన ఆవుల సాయమ్మ  వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రొసీడింగ్స్ వచ్చిన వారందరూ త్వరగా నిర్మాణ పనులుప్రారంభించాలని తెలిపారు. అనతరం సాయమ్మ  కుటుంబ సభ్యులతో కలిసి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం, వండిన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, ఎమ్మార్వో మాజీద్, ఎంపిడివో రవీందర్ రావు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలానికి చెందిన అమరపెల్లి చంద్రయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం నాడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించరు. ధర్మారం మండల వాస్తవ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార ప్రభాకర్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.అయన వెంట మేడారం సింగిల్ విండో ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి, తుమ్మల రాంబాబు, ఎం డి రఫీ.  అమరాపెల్లి నారాయణ, మల్లారెడ్డి, ఆవుల సీను ఆవుల వేణు, నాదేం శ్రీనివాస్, రగుల మల్లేశం, ధర్మారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మామిడి తోటలో సమగ్ర యాజమాన్యం పై అవగాహన సదస్సు

**సూర్య ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి గ్రాములో ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ వారి ఆధ్వర్యంలో బేయర్ క్రాప్ సైన్స్ సహకారం తో మామిడి తోట మామిడి తోటలలో పూత, కాత దశలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి సమావేశం లో వివరించారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి సుంకే మహేష్ మాట్లాడుతూ మామిడి లో పూత కాత దశలలో తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది, బిందు సేద్యం పై ఎస్ సి, స్ టీ రైతులకు 100%, బి సి రైతులకు 90% కూరగాయలకు, పండ్ల తోటలకు బిందు సేద్యం కొరకు దరఖాస్తు చేసుకోవాలని,50% సబ్సిడీ పైన ఫ్రూట్ కవర్స్, ఆయిల్ పామ్ పైన పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహం ఇస్తుందని, కూరగాయల రైతులకు 100% టమాట, మిర్చి, వంకాయ పంటలకు నారు సీఈఓ ములుగు ద్వారా లభిస్తుందని కేవీకే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త తెలియజేసారు, కేవీకే సైంటిస్ట్ డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ మామిడి కోత జరిగిన దగ్గర నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను



వివరించారు. మామిడిలో సకాలంలో పూత, పిందె రావాలంటే సమగ్ర పంట ప్రణాళికను పాటించాలని తెలిపారు దీనిలో భాగంగా నవంబర్ మాసంలో 13.0.45 ఏ10 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేయడం వలన పూత సకాలంలో రావడ తో పాటు ఏకకాలంలో పూత వస్తుందని తెలిపారు అలానే పిందె గోలికాయ సైజులో ఉన్నప్పుడు మరల ఒకసారి పిచికారి చేయడం వల్ల పిందే సైజు మరియు నాణ్యత పెరుగుతుందని చెప్పారు. అలానే ఎరువులను సంవత్సరంలో రెండుసార్లు జూన్ జూలైలో మరియు పిందే గోలి కాయ సైజులో ఉన్నప్పుడు ఒకసారి వేయాలని సూచించారు దీనిలో భాగంగా 10 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న చెట్లకు ఒక సంవత్సరానికి ఒక చెట్టుకు 2.5 కేజీల యూరియా, 6 కేజీల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 1.5 కేజీ మురేటా ఆఫ్ పటాస్ రెండు దఫాలుగా సూచించారు. అలానే పూత వచ్చే సమయంలో తేనె మంచు పురుగు మంచుఎక్కువగా ఆశిస్తుందని దీని నివారణకు ఇమిడాకులోప్రిడ్ అనే మందును 0.3 మిల్లీలీటర్లు లేదా ల్యాండ్ సహిలోత్రిన్ 1మిల్లీ లీటరు లేదా తయోమితాక్షం 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి మార్చి మార్చి పిచికారి చేసి నివారించుకోవచ్చని తెలిపారు. అలానే పూత పిందె రాలడాన్ని నివారించడానికి ప్లాన్ ఫిక్స్ అనే మందును ఒక మిల్లీ లీటరు నాలుగున్నర లీటర్ల నీటి కలిపి పిచికారి చేసుకొని నివారించుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారి బి మహేష్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, రైతులు కళ్లెం స్వామి రెడ్డి, ఈదుల కరుణాకర్ రెడ్డి, ఈదుల విక్రమ్ రెడ్డి, ఏనుగు తిరుపతి రెడ్డి, మునిందర్ రెడ్డి, గడ్డం ముని రెడ్డి, ముత్యాల జలపతిరెడ్డి, మల్లేశం, లచ్చయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**సూర్య మల్లాపూర్**



బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సెలర్ మానస ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బాల్య వివాహ చట్టం– 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని శిక్ష అర్హులు అవుతారని అన్నారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలు తల్లీబిడ్డకు శ్రేయస్కరం కాదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని బాల్యవివాహాల పై సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా వుంచుతామని అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ, తేజశ్విని, ఎంఎల్ హెచ్ పి దేవిప్రసన్న, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, స్నేహలత, ఏఎన్ఎం పద్మ, ఆశా లు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండల కేంద్రం లోనీ 17 గ్రామాలలో సుందరగిరి,గాగిరెడ్డిపల్లె వివిధ గ్రామంలో మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ ఘనంగా నిర్వహించారు. కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆరు పథకాలు అమలు చేస్తూ మహిళలకు పావుల వడ్డీ రుణాలు పెంచడం జరిగింది. మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగింది. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఏర్పాటు చేశారు. ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆడబిడ్డల అండదండలు,ఆశీర్వాదం ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి దేవి, గ్రామ కార్యదర్శి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, జీల సంపత్,శివకుమార్, వివిధ శాఖల అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం

**- కనీస వసతులు కల్పించని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



గురుకుల పాఠశాలల విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, కనీస వసతులు కల్పించడంలో విఫలం అయిందని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. గత పదిహేను రోజులుగా కూరగాయల భోజనం అందడంలేదని పేర్కొన్నారు. ఉడికి, ఉడుకని భోజనం ఇస్తుండడం పై మండిపడ్డారు. సరిగా ఉడకపగా, ముద్ద ముద్దగా ఉంటుందన్నారు అన్నం కూడా ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని తెలిపారు. తల్లితండ్రుల, పిల్లల సమాచారంతో గురుకుల పాఠశాలను సందర్శిస్తే పాఠశాలలో కనీస వసతులు కూడా లేవన్నారు. తీవ్ర చలి ఉదయం 3, 4,గంటలకు స్నానాలు చేయడం వల్ల జ్వరం, చర్మ వ్యాధులకు గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేని కారణంగా విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడ్డ సంఘటన లు చోటుచేసుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని అన్నారు. గత బిఆరెస్ ప్రభుత్వం హయాంలో రాష్టంలో ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరుగలేదన్నారు. ఇప్పటికైనా పిల్లలకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని,మంచి పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి నూతన అధ్యక్షుడిని ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమి తులైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన వైద్యుల అంజన్ కుమార్ లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు “అల్ఫోర్స్” డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆత్మీయంగా, ఘనంగా గజమాలతో సత్కరించి జ్ఞాపిక ప్రధానం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యమన్న సారథ్యంలో కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడానికి వారికి అన్ని వేళల్లో అందుబాటులో ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కాంగ్రెస్ వివిధ విభాగాల కార్యకర్తలు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**



శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరలను మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామా రావు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రామారావు మాట్లా డుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు సైతం కొలువుదీరుతారని, కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన లిఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీలి కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ రామారావు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితేల ప్రణవ్ ఆదేశాల మేరకు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పావలా వడ్డీకే రుణాలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సురేష్,మాజీ ఉప సర్పంచ్ రవి, ఏపీఎం స్వామి, సీసీ జనార్ధన్, సి ఎ లు లావణ్య,సుజాత గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలకు టివి, ఇంటర్నెట్ ఏర్పాటు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట అంగన్వాడీ పాఠశాలకు రూ. 15 వేలు విలువగా శాంసంగ్ స్మార్ట్ టివి తో పాటు జియో వైఫై ఇంటర్నెట్ ను ఏర్పాటు చేశారు. ఎన్ ఆర్ఐ సాయి వరుణ్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి తడ కార్తీక్ రెడ్డిలు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగారపు మధు, ప్రశాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సవిత , మాజీ చైర్మన్ తడ అవునూరి ప్రతాప్ రెడ్డి, శివశంకర్ , అంగన్వాడీ టీచర్ అసిపియా, ఉపాధ్యాయులు ప్రశాంత్ ,లక్ష్మి ,శిరీష ఉన్నారు.

# విద్యార్థులు వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ అనిత ఆర్.బి.ఎస్.కె**

**సూర్య ధర్మారం**



విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్ అనిత అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ పుడ్ మానేయాలని అన్నారు. అలాగే పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాద ముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి విటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేపీ నరేందర్ రావు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్ మల్లేష్,ఏ.ఎన్.ఎం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలకు కుటుంబ సభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇళ్ళు వారి జీవితంలో ఎంత ముఖ్యమైే అర్థం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి ప్రణవ్ హాజరయ్యారు. భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పూలమాలలతో, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రణవ్ రాకతో గండ్రపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మొదటి విడతలో 3500 ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే, మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు



రాగా, మరల పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం మా చిత్తశుద్ధి అని అన్నారు. ఇంటి గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారులు ప్రణవ్ ను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. బ్రతకడానికి ఇక్కడికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, జీవితంలో సొంతింటి కల నెరవేరుతుందో లేదో అనుకున్నామని కానీ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వలన సంతోషంగా సొంతింటి కలను నిజం చేసుకున్నామని అన్నారు.

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి**

ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉండే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి అండగా ఉండాలని, రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటి ప్రజా ఆమోదిత పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాల్లు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, యువజన విభాగం, మైనారిటీ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ నియామకం

**- శివాలయం కమిటీ అధ్యక్షులుగా ముప్పిడి విక్రమ్ రెడ్డి**

**- ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా ముప్పిడి విక్రమ్ రెడ్డి**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల పరిధిలోని చిన్నముల్కనూరు గ్రామములో వెలసిన, శివాలయ కమిటీకి సోమవారం నూతన నియమాకలు గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ కమిటి ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గజ్జల రాములు, అధ్యక్షులుగా ముప్పిడి విక్రమ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కయ్యం సుధాకర్, కార్యదర్శిగా బరిగెల సదానందం, కోశాధికారిగా బుర్ర తిరుపతి గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బరిగెల మధుకర్, జెట్టి తిరుపతి, పైడిపల్లి సంపత్ గౌడ్, మర్రి శ్రీనివాస్, బూత్కూరు శంకర్, గట్టు రమేష్, మర్రి కొమరయ్య, పైడిపల్లి సతీష్ గౌడ్, కయ్యం మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం నూతన అధ్యక్షులు ముప్పిడి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ శివాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులతో అలాగే గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని పేర్కొన్నారు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని అన్నారు మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తానని తెలిపారు తనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెన్నంపల్లిలో టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమములో భాగంగా సోమవారం ఛాతి ఎక్స్రే, తేమడ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హెచ్.ఈ ఓ లక్ష్మణ్ తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు కనబడితే టీబీ వ్యాధిగా గుర్తించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ మందులు ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. 101 మందికి ఎక్స్రే వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి, శైలజ, స్టాఫ్ నర్స్ సౌమ్య, గ్రామ కార్యదర్శి శ్రావణ్, ఆశాలు రజిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకుడు

**సూర్య, చొప్పదండి**



టీపీసీసీ మాజీ కో ఆర్డినేటర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కొలిమికుంట గ్రామ బిజెపి అధ్య క్షులు కైరీ రామకృష్ణ గౌడ్ సోమవారం కాంగ్రెస్ లో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంరామకృష్ణ గౌడ్కు కాంగ్రెస్ పార్టీ ఖండువ కప్పి పార్టీలోకి హావనించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, తాళ్ళపల్లి తిరుపతి గౌడ్, ఏగోళ్ల పు రాజు గౌడ్, చొక్కాల లక్ష్మణ్, పోగుల రమేష్,పొత్తూరి తిరుపతి,వడ్లూరి రాములు, బందారం రమేష్, వడ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందచేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణం బీసీ కాలనీకి చెందిన సూర విజయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంగతి తెలిసిందే.వారిది పేద కుటుంబం కావడంతో ఆర్జీఎస్ హ్యూమన్ రైట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొట్టె చెంద్రయ్య వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందచేశారు.ఈ సందర్భంగా విజయ్ మృతి పట్ల సానుభూతిని తెలియచేసారు.కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చొప్పదండి పట్టణం సోషల్ మీడియా ఇన్చార్జ్ కళ్యాణపు శ్రీనివాస్,చాంద్ పాషా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావు పేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం డయాబెటిక్ నెల సందర్భంగా గోపాల్ రావు పేట బస్టాండ్ లో 119మందికి ఉచిత బ్లడ్ ప్రెషర్ (BP)డయాబెటిక్ పరీక్షలు నిర్వహించగా 52 మందికి షుగర్ నిర్ధారణ జనది.వారిని డాక్టర్ పరీక్షల నిమిత్తం పంపించడం జరిగింది.డయాబెటిక్ కరపత్రాలు పంపిణీ చేయడం, లయన్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి గారు ప్రజలకు డయబెటిక్ రాకుండవుండాలన్నా, కంట్రోల్ లో ఉండాలన్నా వ్యాయామం చేయాలి, వాకింగ్ చేయాలి, మితాహారం తినాలి, రాత్రి 7:00 గంటల వరకే డిన్నర్ చేయాలి, మద్యపానం, దూమపానం కు దూరంగా ఉండాలని చూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ పాకాల మోహన్, కోశాధికారి గొడుగు అంజియాదవ్,జోన్ చైర్మన్ కర్ర ప్రభాకర్ రెడ్డి,క్యాబినెట్ మెంబర్స్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, కొడిమ్యాల వెంకట రమణ, డైరెక్టర్స్ కర్ర రాజిరెడ్డి,ముదుగంటి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, మూల అనంతరెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, కోట్ల మల్లేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హలో మాల చలో ఢిల్లీకి మాల

**- మహానాడు నాయకులు**

**సూర్య, రామడుగు**

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న పాల్గొనడం జరుగుతుంది. కావున మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూనూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ %డ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షు కాడె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకఆంజనేయులు, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, మానకొండూర్ ఇంచార్జ్ లింగం కుమార్, హుజూరాబాద్ ఇంచార్జ్ జిల్లా జూపాక శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఇరుకుల యాదగిరి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జువ్వాజి అజయ్, చొప్పదండి టౌన్ ప్రెసిడెంట్ సంబోజి సునీల్, వైస్ ప్రెసిడెంట్ కనుమల్ల చందు గుంటపల్లి రవీందర్,తాళ్ల అంజయ్య సురేష్,దిలీప్, ప్రవీణ్,న్యాత రాజేందర్, యాలాల రమేష్, లింగం కుమార్, దొంత కనకయ్య ,సుంకె కిరణ్,కర్ర మణికంఠ,రొడ్డ మహేష్ ,రొడ్డ చంద్రశేఖర్,మాషం అనిల్, ఎలుక ప్రేమ్ చంద్,రొడ్ల అశ్రిత్ గాజుల ధర్మేందర్, మల్లం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్, సైన్స్ ఉపయోగం పై అవగాహన సదస్సు

**సూర్య, హుజూరాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో సోమవారం కెరీర్ గైడెన్స్, సైన్స్ ఉపయోగం పై విద్యార్థులకు ఇష్టాగోష్టి అవగాహన సదస్సు జరిగింది. వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగంలో సహాయ ఆచార్యులు డాక్టర్ గోసికొండ శ్రీరాములు "తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పాఠశాల స్థాయి లో సైన్స్ ఎడ్యుకేషన్, స్థితిగతులు మరియు సవాళ్లు" అనే తులనాత్మక పరిశోధనలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ విడుపు శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఒక ఇష్టాగోష్టి, అవగాహన కార్యక్రమం జరిగింది. డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ స్కూల్ స్థాయిలో సైన్స్ బోధించే సమయంలో ఉపాధ్యాయులు అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్ పరికరాల వినియోగం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అభివృద్ధి వస్తుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ విద్యను ముందుకు వెళ్లేలా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసిసి హోదాలో తొలిసారి రామడుగుకు మేడిపల్లి సత్యం..

**సూర్య, రామడుగు.**

కరీంనగర్ డిసిసి జిల్లా అధ్యక్షునిగా చొప్పదండి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పదవిని కేటాయించారు. డిసిసి పదవి హోదాలో రామడుగు మండలానికి తొలిసారిగా మంగళవారంవివిధ గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు.9.00 లకు కరీంనగర్ నుండి రామడుగు వయా మోతె బస్సు ప్రారంభోత్సవం. కరీంనగర్ V పార్క్ నుండి రామడుగు వరకు MLA స్వయంగా బస్సులో ప్రయాణం చేస్తారు.11.00 లకు రామడుగు మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో మహిళా సంఘ సభ్యులకు చీరల పంపిణీ గౌడ కులస్తులకు కాటమయ్య కిట్ల పంపిణీ తో పాటు మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ వెంకట్రావుపల్లి గ్రామంలో గ్రీన్ స్టార్ యూత్ బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారు.

## స్థానిక ఎన్నికల్లో జెండా ఎగరవేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, గన్నేరువారం**

గన్నేరువరం మండలంలోని హన్మాజీ పల్లి గ్రామంలో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం నీ కి జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరు అవడం జరిగింది.ఈ సమావేశం లో అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతామని పేర్కొన్నారు.గన్నేరువరం మండలంలో అన్ని గ్రామాల్లో వార్డ్ మెంబెర్ కు ఆయన దిష నిర్దేశం చేసారు. పార్టీ అభ్యర్థులు ను కష్టపడి గెలిపించాలి అని మండలంలో సిపిఐ పార్టీ సత్తా చటలని కార్యకర్తలు కు పిలుపు నీచ్చారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసేది ఒక్క సిపిఐ పార్టీ ఏ అని ఎర్ర జెండా ప్రజలకు అండ అని నినాదంతో ప్రతీ గడప కు చెర వేసి ప్రజలను చైతన్య వంతం చేయాలనీ సూచించారు.